స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 261 * హైద్రాబాదు 6—10—1963 ఆదివారం * 6 పేజీలు 10 నయాపైసలు

ఐదు శిలా విగ్రహాలు

రాజమండ్రి, అక్టోబరు 5

గోదావరి రైల్వేస్టేషన్ సమీపంలో గల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణలో త్రివ్వుచుండగా కృష్ణ, గరుడ నృసింహ మరియు రెండు ద్వారపాలకుల శిలా విగ్రహాలు దొరికాయి.

ఈ విగ్రహాలు దొరికిన స్థలం మూర్పు చాళుక్య రాజుల కోట ప్రాంతంలోని భాగము, కొన్నాళ్ళ క్రితం ఈ విగ్రహాలు దొరికిన స్థలానికి 20 గజాల దూరంలోనే మహావిష్ణువు విగ్రహం దొరికింది.

లడఖ్ నిస్సైన్య ప్రాంతం తమదంటు

హాంకాంగ్, అక్టోబరు: 5 లడఖ్ లోని నిస్సైన్య ప్రాంతం తమదని దానిలోకి భారతీయుల ప్రవేశం అనుమతి పడదని పెకింగు ప్రభుత్వం ప్రకటించినటుల నవ చైనా వార్తా సంస్థ తెలుపుతున్నది.

గత సంవత్సరపు సరిహద్దు ఘర్షణలలో చనిపోయిన వారి అంత్యక్రియల జరుపాలనే పేరుతో ఇక్కడి పరిస్థితుల గమనించడానికి ప్రయత్నం జరుగవచ్చును, సరిహద్దు ఘర్షణలందు మరణించిన భారత సైనికుల చైనావారు ఏనాడో పూడ్చి పెట్టిన దున తిరిగి ఈ పేర భారతీయులు రావడానికి అనుమతింప బడరని ఈ వార్తా సంస్థ సూచిస్తున్నది

తృతీయ ప్రణాళిక అమలుపై ప్రణాళికా సంఘం అసంతృప్తి

జీవన పరిస్థితుల అభివృద్ధి సాధించలేదని విమర్శ

న్యూఢిల్లీ అక్టో 5

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో మూడవ సంవత్సరము నడుస్తున్నా ఇంత వరకు ఆర్థిక వ్యవస్థ పెరుగుదల, ఉద్యోగాలు జీవన పరిస్థితుల మెరుగు పరచడంపై దాని ప్రభావం తగినంతగా పడలేదనీ ప్రణాళికా సంఘం వివిధ రాష్ట్రాలకు తెలిపినది.

1964-65 సాంవత్సరిక ప్రణాళికలలో ఆర్థికాభివృద్ధిపై తగినంత ప్రభావం పడేటట్లు చూడాలని ఈ కమీషన్ తెలియజేసినది. ప్రణాళిక అమలు విధానంపై మధ్యకాల సమీక్ష పూర్తి అయినది. ఆర్థికాభివృద్ధి కుంటుపడటానికిగల అనేక ప్రధాన కారణాలలో వ్యవసాయ ఉత్పత్తిలో వెనుకబడటం ఒకటనీ పేర్కొన్నది. పెక్కు పథకాలపై పెద్ద పెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టినప్పటికీ దాటిలో పెక్కింటి నుండి లాభాలు చేకూరడం లేదనీ, కమీషన్ పేర్కొన్న ఈ లోపాలవల్ల ప్రత్యేక శ్రద్ధవహించాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. వ్యవసాయోత్పత్తి పెంచడానికి పెక్కు చర్యలను రాష్ట్రాలకు కమీషన్ సూచించినది.

వనపర్తిలో వయోజన మహిళల సంక్షిప్త శిక్షణ కేంద్రం

శ్రీమతి శ్యామలాదేవిచే ప్రారంభం

[గోలకొండ పత్రిక విలేఖరి]

వనపర్తి, అక్టో 5

స్త్రీకి బాల్యదశలో తల్లి దండ్రుల యొక్కయు, యవ్వనములో భర్త యొక్కయు, ముదిమిలో కుమారుల యొక్కయు పోషణ యుంటుందని కనుక ఆమెకు స్వాతంత్ర్యమనవసరమను పూర్వపు యోచనలకు యీ సమాజంలో స్థానంలేదని, మహిళలు గూడా ఒకరిపై ఆధారపడకుండా తమ జీవనోపాధిని తాము సంపాదించుకొనుట కర్హులు కావాలని యీ నెల 2వ తేదీన యిచట వయోజన స్త్రీల సంక్షిప్త శిక్షణ పథకాన్ని ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సలహా సంఘాధ్యక్షురాలు శ్రీమతి శ్యామలాదేవి పేర్కొనవర్ణించారు.

శిక్షణ కేంద్రం లభించిందని మహిళా మండలి శిక్షణకవకాశము దొరికిందని విద్యార్థినులు తృప్తిపడక ప్రభుత్వము నుండి లభ్యమైన యీ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరింది.

ఏ దిక్కులేని వయోజనులయిన మహిళలు తమ జీవనోపాధిని తాము సమకూర్చుకొను అర్హతపొందుటకయి ఉద్దేశింపబడిన యీ శిక్షణ పథకము మొదట 1959లో ప్రారంభింపబడిందని, నాటినుండియు యెందరో మహిళలు లాభపడ్డారని, శిక్షణ పొందిన మహిళలకు రెండేండ్ల అనంతరము యెన్నో ఉద్యోగావకాశాలుంటాయని ఆమె చెప్పింది.

1960 లో స్థాపింపబడిన వనపర్తి మహిళామండలి ఆధ్వర్యమున యీ శిక్షణ కేంద్రం నిర్వహింపబడుచున్నది. రెండేండ్ల పాటు నిర్వహింపబడనున్నదీనికి ప్రభుత్వం నుండి రు. 80 వేలు గ్రాంటు లభించింది. అంతకు మహిళామండలి అధ్యక్షురాలు స్వాగతము చెప్పారు.

మండలి కార్యదర్శిని నివేదిక అందజేసింది. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ కె. రామారెడ్డి గూడా ఉపన్యసించిన యీ సమావేశానికి శ్రీమతి కుముదినీదేవియం.యల్.ఏ. అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమసలహాసంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సులోచనాదేవి గూడా సమావేశములో పాల్గొన్నారు.

బొంబాయిలో రక్షణ నిబంధనల క్రింద సంపాదకుని అరెస్టు

బొంబాయి, అక్టో 5

"మరాఠా" అను ఒక దినపత్రిక సంపాదకుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ పి.కె. ఆత్రే నేటి ఉదయము ఆయన ఇంట్లో రక్షణ నిబంధనల క్రింద అరెస్టయ్యారు.

శ్రీ ఆత్రేను అక్టోబరు 11 వరకు కస్టడీకి రిమాండు చేశారు.

"మరాఠా" పత్రిక ఆఫీసులోనూ, ఆత్రే ఇంట్లోనూ గాలిస్తే కొన్ని లిఖిత పత్రాలు లభ్యమైనయని పోలీసులు పేర్కొన్నారు.

ఆత్రేను ప్రశ్నించడానికి తమకు సమయం కావాలని పోలీసులు కోరారు. దానిపై మెజిస్ట్రేట్ ఆరు రోజుల పాటు రిమాండు చేశారు.

టారిఫ్ కమీషన్ దర్యాప్తు

బొంబాయి, అక్టో 5

నిలవచేసిన పండ్లు ధరల వ్యవస్థ, దుంపకూరల పరిశ్రమ, మూతలేని పరికుభమైన డబ్బాల తయారీకి అవసరమయ్యే తగరం పూతగల రేకుల కొనుగోలుకు సబ్సిడీ ఇవ్వవలసిన అవసరాలను గురించి బహిరంగ దర్యాప్తు జరిపేనిమిత్తం బొంబాయిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల భవనంలోని తమ కార్యాలయంలో టారిఫ్ కమీషను సమావేశమవుతుంది.

ఈ విషయం టారిఫ్ కమీషను నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది.

పుదుచ్చేరి శాసనసభ

3 సీట్లు కాంగ్రెసు హస్తగతం

పుదుచ్చేరి, అక్టో 5

పుదుచ్చేరి శాసనసభకు నిన్న జరిగిన ఉపఎన్నికలలో మొత్తం 3 స్థానాలను కాంగ్రెసుస్వాధీన పరుచుకున్నది. దీనితో 29మంది సభ్యుల గల శాసనసభలో వివిధ పార్టీలు అభ్యర్థుల సంఖ్యా వివరాలు: కాంగ్రెసు 16, పీపుల్స్ ఫ్రంట్ 10 పి.ఎస్.పి. 1, ఇండిపెండెంట్లు 2

పాకిస్తానీ విమానంచే భారత వాయుపరిధి ఉల్లంఘన

న్యూఢిల్లీ, అక్టో 5

ఈనెల మొదటితేదీన ఒక పాకిస్తానీ విమానం భారత ఆకాశపరిధిలో ఎగిరినదని ఇది త్రిపురా సబ్‌డివిజన్‌లోని ఫుల్‌కమారీఅడవి మరియు గిలిమారన్ గ్రామంపై విహరించినదని విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఒకరు నేడు ధృవీకరించారు.

కైరాన్ భవిష్యత్తుపై నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్‌పై చేయబడిన ఆరోపణల ప్రధానిని నెహ్రూ ఇంకా పరిశీలిస్తున్నారని ఎట్టి నిర్ణయాన్ని తీసుకొనలేదని ఇక్కడ అధికార వర్గాలు తెలిపాయి.



హైద్రాబాదులోని అటవీ సాంస్కృతిక పరిశోధనా సంస్థ శిక్షితుల సమావేశంలో ఈనెల 3వ తేదీన రాష్ట్రపతుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రసంగించారు.

ప్రాథమిక విద్యాభివృద్ధి విస్తరణ

రాష్ట్రాలకు 1963-64 సంవత్సరానికి రూ 2కోట్ల అదనపు సహాయం

న్యూఢిల్లీ, అక్టో 5

రాష్ట్ర ప్రణాళికలకు గాను 1963-64 వ సంవత్సరానికి ఇదివరకే వాగ్దానంచేసిన ఆర్థిక సహాయానికి తోడు, మొత్తం 2 కోట్ల రూపాయలు మించకుండా అదనపు సహాయంచేయడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది. కేటాయించిన మొత్తాన్ని, అదనపు ప్రాథమిక పాఠశాలల అధ్యాపకుల్ని వీలైనంతట్ల ఉపాధ్యాయినుల్ని నియమించటానికి వినియోగించాలి. అదనపు అధ్యాపకుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడి, 1963-64 సంవత్సరానికి రాష్ట్రప్రణాళికలో కేటాయించిన మొత్తం ఏ సందర్భంలోనూ తగ్గించకుండా చూడడానికి ఈ చర్య తీసుకోవడం జరిగింది.

ద్వితీయ ప్రణాళికాంతానికి పాఠశాలలలో చేరని విద్యార్థులసంఖ్య ప్రాతిపదికపై ఈ సహాయం రాష్ట్రాల వారీ కేటాయింపు జరిగింది. ఒక్కొక్క రాష్ట్రానికి నిర్ణయించిన గరిష్ఠమొత్తం మించకుండా రాష్ట్ర ప్రభుత్వాలకయిన ఖర్చులో నూటికి 50 వంతులవరకూ ఈ సహాయము లభిస్తుంది.

అదనపు సహాయముగా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తం 15 లక్షల 6 వేల రూపాయలు.

—....

హైదరాబాద్, అక్టో 5

ఆంధ్రమండల తంతి, తపాలాశాఖ సలహాసంఘం సమావేశం ఈనెల 7 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు యిక్కడ పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో జరుగుతుంది.

పాక్ - అమెరికా సంబంధాలు

కెన్నడీతో భుటో చర్చలు

వాషింగ్‌టన్, అక్టో 5

చైనాకు వ్యతిరేకంగా ఇండియా రక్షణశక్తి పెంపుదలకు అమెరికా ఆయుధ సహాయం చేయడముదృష్ట్యా, అమెరికా, పాకిస్తాన్ దేశాల సంబంధాలను సమీక్షించడానికి పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ భుటో నిన్న ప్రెసిడెంట్ కెన్నడీని వైట్ హౌస్‌లో కలుసుకున్నారు. అమెరికా, పాకిస్తాన్ సంబంధాలు ఇండియాకు సహాయము చేసినప్పట్నుంచీ చెడిపోయినవి.

—....

రష్యా వైఖరికి లార్డుహోం ప్రశంస

వాషింగ్‌టన్, అక్టోబరు 5

పాశ్చిమ దేశాల సంబంధాలలో బలప్రయోగము అమలు జరపకుండా సోవియట్ యూనియన్ కొనసాగడము గొప్ప మార్పు అని బ్రిటన్ విదేశాంగ మంత్రి లార్డుహోం కెన్నడీతో గంటసేపు చర్చించిన అనంతరము పేర్కొన్నారు.

కెన్నడీతో తాను అత్యంత ప్రయోజనకరమైన విషయాలు చర్చించుకున్నామని, లార్డుహోం విలేఖరులకు చెప్పారు.

చైనా విధానానికి మాస్కో ఖండన

మాస్కో, అక్టోబరు 5

ఇండియా- చైనా సరిహద్దు వివాదంలో చైనా నాయకులు అనుసరించిన విధానం మార్క్సిస్టు లెనినిస్టు పార్టీల శాంతియుత సహజీవన మరియు స్వాతంత్ర్యం కొరకుపోరాడే దేశాల బలపరచే విధానాన్ని వ్యతిరేకమని చైనా చర్య వల్ల భారతదేశములోని అభివృద్ధి నిరోధక శక్తులు బలపడటానికి అవకాశం ఏర్పడినదని సోవియట్ యూనియన్ నేడు ఖండించింది.

—.—

నిజామాబాదుజిల్లా మహిళల సమావేశం

నవంబరు తొలివారంలో

నిజామాబాద్, అక్టోబరు 5

నిజామాబాద్ జిల్లా మహిళల సమావేశం నవంబరు మొదటి వారములో నిజామాబాద్ స్థానికంలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మహిళా విభాగము కన్వీనర్ శ్రీమతి శాంతాబాయి తెలిపారు.

—.—

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

విద్య, సంస్కృతి, క్రీడలు, అధ్యాపకులు విద్యార్థుల పంపుకోవడం ద్వారా ఉభయదేశాల మధ్య సంబంధాలను పెంపొందించు కోవడానికయి ఇండియా, ఆఫ్‌గానిస్తాన్‌లు సాంస్కృతిక ఒప్పందాన్ని చేసుకున్నవి.

ఈ సందర్భంగా శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, యీ కేంద్రం సిబ్బంది సాంకేతిక నైపుణ్యాన్ని, ఉత్తమ కృషినీ కొనియాడారు. ఆవో-748 విమానాల తయారీ పథకాన్ని నిర్వహించడంలో ఎయిరు వైస్ మార్షల్ హార్జిందరు సింగు చూపిన చొరవకు కేంద్రమంత్రి ఆయనకు ప్రత్యేకంగా ప్రశంస తెలిపారు,

కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి ప్రల్లికు రంగం సంస్థలు శ్రీ కె. పి. కె. మీనన్‌తో కలిసి, శ్రీ రఘురామయ్య యీ కేంద్రంలోని వివిధ విభాగాలను చూశారు. కాన్పూరులో తయారైన గ్లయిడర్లను ఎలా పని చేస్తోందో చూశారు.

సాయంకాలము, కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య లఘు ఆయుధ తయారీ కేంద్రాన్ని సందర్శించారు, దేశంలో రక్షణ సామగ్రుల ఉత్పత్తిని పెంపొందించ వలసి దని ఆయుధ కర్మాగార సిబ్బందిని ఉద్బోధించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో మహిళల పాత్ర

బొంబాయి, అక్టోబరు 5

తృతీయ పంచవర్ష ప్రణాళికలో మహిళల పాత్ర ఎంతో ప్రాధాన్యతగలదని ఆ ప్రణాళికలో మహిళల పాత్ర అనే అంశంపై ఇక్కడ జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు.

కామరాజ్ పథకం:

ప్రజల్లో నూతనోత్సాహం కల్గించినదని శ్రీ గోపాలరెడ్డి

హైదరాబాద్, అక్టో 5

పార్టీకోసం పదవీ పరిత్యాగము చేయాలన్న కామరాజ్ పథకం-ప్రజల దృష్టిని ఆకర్షించడమే కాకుండా వారిలో నూతనోత్సాహాన్ని సృష్టించినదని మాజీ కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గతరాత్రి ఇక్కడ అన్నారు.

40 సాంస్కృతిక సాహిత్య సంస్థల సంయుక్త ఆధ్వర్యాన రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో శ్రీ గోపాలరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సంస్థకు నూతన బలాన్ని జవజీవాలను కామరాజ్ పథకం కలుగజేయగలదన్న ప్రగాఢ విశ్వాసము ఉందని చెప్పారు.

ఇటీవల తాను కొన్ని జిల్లాలలో 12 రోజులపాటు పర్యటించినపుడు ఈ పథకం గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలు కన్నరచిన ఉత్సాహమువల్లనే తమకీ దృఢవిశ్వాసము కలిగిందనీ శ్రీ గోపాలరెడ్డి అన్నారు. కామరాజ్ పథకం విజయం సాధించి తీరుతుందన్న విషయమై తనకెట్టి శంకలు లేవని, కాంగ్రెస్ చరిత్రలో ఇదొక ప్రధానమైన సంఘటన అనీ అన్నారాయన.

స్వాతంత్ర్యానంతరం, కాంగ్రెస్ అధికారాన్ని కొనసాగించడంవల్ల నూతన సంస్థలో స్తబ్దత ఏర్పడిందనీ అన్నారు.

ఈ సన్మాన సభకు శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

—.—

సోవియట్ రోదసి యాత్రికులు

నవంబర్ 10న డిల్లీకిరాక

న్యూఢిల్లీ, అక్టో 5

సోవియట్ రోదసి మహిళ మిస్ వాలెంటినా తెరెస్కోవా మరియు వలెరీ బైకోవ్‌స్కీ నవంబర్ 10 వ తేదీన ఢిల్లీవస్తున్నారు.

వీరు 22 నవంబర్ వరకు భారతదేశాన్ని దర్శిస్తారు.మధ్యలోకొన్నాళ్లు నేపాల్ వెళ్ళి రాగలరు. వీరు భారతదేశంలోని ప్రధాన నగరాలు తిలకిస్తారు.

—.—

టెహరాన్‌లో భారతీయ సినీతారలు

పర్షియన్ భాషలో నవరంగ్ చిత్రం

న్యూఢిల్లీ, అక్టో 5

ఇరాన్ టెలివిజన్ సంస్థ అయిదవ వార్షికోత్సవంలో పాల్గొనే నిమిత్తం సుప్రసిద్ధ భారతీయ సినీతార సంధ్య, చలనచిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ వి. శాంతారాం టెహరాన్ చేరుకొన్నారు. వారికి టెహరాన్ విమానాశ్రయంలో ఇరాన్ చలనచిత్ర పరిశ్రమకూ, టెలివిజన్ సంస్థకూ, పత్రికలకూచెందిన అనేకమంది ప్రతినిధులు, చలనచిత్ర అభిమానులు స్వాగతము చెప్పారు.

పర్షియాభాషలో డబ్ చేసిన "నవరంగ్" చిత్ర ప్రదర్శనకు ఈనెల 1 వ తేదీన శ్రీ శాంతారాం హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ శ్రీ శాంతారాం, ఇండియా ఇరాన్ దేశాలమధ్య చిరకాలముగా పెంపొందుతూఉన్న సాంస్కృతిక సంబంధాలను గురించి ప్రస్తావించారు. ఇరాన్, భారతీయ దృక్పథాన్ని భారతీయ జీవనవిధానాన్ని ఎంతో ప్రభావితం చేసిందనీ చలనచిత్రాల మూలముగా ఈఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు మున్ముందు మరింత దృఢపడగలవనీ అన్నారు.

కామరాజ్ పథకం:

ప్రజల్లో నూతనోత్సాహం కల్గించినదని శ్రీ గోపాలరెడ్డి

హైదరాబాద్, అక్టో 5

పార్టీకోసం పదవీ పరిత్యాగము చేయాలన్న కామరాజ్ పథకం-ప్రజల దృష్టిని ఆకర్షించడమే కాకుండా వారిలో నూతనోత్సాహాన్ని సృష్టించినదని మాజీ కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గతరాత్రి ఇక్కడ అన్నారు.

40 సాంస్కృతిక సాహిత్య సంస్థల సంయుక్త ఆధ్వర్యాన రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో శ్రీ గోపాలరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సంస్థకు నూతన బలాన్ని జవజీవాలను కామరాజ్ పథకం కలుగజేయగలదన్న ప్రగాఢ విశ్వాసము ఉందని చెప్పారు.

ఇటీవల తాను కొన్ని జిల్లాలలో 12 రోజులపాటు పర్యటించినపుడు ఈ పథకం గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలు కన్నరచిన ఉత్సాహమువల్లనే తమకీ దృఢవిశ్వాసము కలిగిందనీ శ్రీ గోపాలరెడ్డి అన్నారు. కామరాజ్ పథకం విజయం సాధించి తీరుతుందన్న విషయమై తనకెట్టి శంకలు లేవని, కాంగ్రెస్ చరిత్రలో ఇదొక ప్రధానమైన సంఘటన అనీ అన్నారాయన.

స్వాతంత్ర్యానంతరం, కాంగ్రెస్ అధికారాన్ని కొనసాగించడంవల్ల నూతన సంస్థలో స్తబ్దత ఏర్పడిందనీ అన్నారు.

ఈ సన్మాన సభకు శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

—.—

తిలక్‌నగర్ బస్తీ కమిటి నూతన కార్యవర్గం

హైదరాబాద్, అక్టో 5

అంబర్‌పేట్ మండల్ కాంగ్రెసు కమిటి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్, రామారెడ్డి అధ్యక్షత తిలక్‌నగర్ బస్తీకమిటి సర్వసభ్య సమావేశం జరిగినది. కమిటి కార్యవర్గానికి జరిగిన యెన్నికలలో క్రిందివారు యెన్నికయినారు:

చైర్‌మెన్ కె. శివరాం, అధ్యక్షులు: బి.ఆర్. విశ్వనాథం, ఉపాధ్యక్షులు: వి. నరసింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి: పి. ఎల్లయ్య, ఉపకార్యదర్శి: ఎస్.శ్యాదాస్, ఆర్గనైజరు: కె. నర్సిమ్మ, కోశాధిపతి: కె. మల్లయ్య.

'కిలర్' పై సినిమా వచ్చేవారం పూర్తి

కోపెన్‌హాగెన్, అక్టో 5

బ్రిటన్ రాజకీయ రంగాన్ని కదలించి, ప్రణయదేవతగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రిస్టియన్ కీలర్ జీవితము, ప్రేమకలాపాలకు సంబంధించిన వివాదాస్పదమైన చలనచిత్రి నిర్మాణము వచ్చే వారం పూర్తి కాగలదని డైరెక్టరు రాబెర్టు స్టాఫర్డు తెలిపారు. లోగడ అనుకున్న దానికన్న ఇది చాలా ముందే పూర్తి అవుతున్నది. ఈ చిత్రం కథావస్తువును కీలర్ స్వయముగా చదివి, ఆమోదించినదట. కీర్తిశేషుడయిన డాక్టరు వార్డు కూడా దీన్ని చదివాడట. ఈ చిత్రం 90నిమిషాలసేపు నడుస్తుంది.17వ ఏట కీలర్ లండన్ నగరానికి రావడంతో చిత్రం ఆరంభమవుతుంది.

ఈ చిత్రంలో కీలర్ పాత్రను బ్రిటిష్ నటి బకింగ్‌హం నటిస్తుంది. కీలర్ జీవితానికి సంబంధించిన ప్రతి అంశాన్ని కూలంకషముగా మూడు నెలలపాటు తాను పరిశీలించానని కుమారి బకింగ్‌హమ్ తెలిపింది. తనపాత్ర పోషణలో కీలర్‌తో తన్నుపోల్చడంవల్ల తానేమీ భయపడటంలేదని ఆమెఅన్నది.

—.—

అస్సాంలోని కొండ ప్రాంతాలకు పూర్తి స్వపరిపాలనాధికారం

న్యూఢిల్లీ, అక్టోబరు 5

అస్సాంలోని కొండ ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా చేయాలన్న డిమాండును పరిష్కరించుటకై కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనల అఖిలపక్ష కొండప్రాంతాల ప్రతినిధి వర్గానికి ప్రధాని నెహ్రూ చేశారు.

అస్సాం రాష్ట్ర సమగ్రతానికి భంగంరాని విధముగా ఈ ప్రాంతాలకు పూర్తి స్వపరిపాలనాధికారాన్ని ఇస్తామని ప్రధాని నెహ్రూ ఈ ప్రతినిధి వర్గానికి తెలిపారట.

కొండప్రాంతాల అఖిలపక్ష మహాసభను తాము త్వరలోనే జరిపి అందు ఈ ప్రతిపాదనల చర్చిస్తామని ప్రధాని నెహ్రూను కలసిన ప్రతినిధివర్గం తెలిపారు ప్రధానిచేసిన ప్రతిపాదనలపై నిర్ణయాన్ని తీసుకొనవలసినది మహాసభయేనని ప్రధాని నెహ్రూ తమ డిమాండుపట్ల ప్రదర్శించిన వైఖరి తమకు సంతృప్తిని కలిగించినదని ఈ ప్రతినిధివర్గం విపరించింది.

కొండ ప్రాంతాల ప్రతినిధి వర్గ సభ్యుడగు ప్రొఫెసర్ జి. జి. స్వెల్ ఎం. పి. పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధానిని తమడిమాండ్ల పూర్తి చేయడానికి ఆతురతను కనబరుస్తున్నారన్నారు, ప్రధాని ఈ ప్రతినిధి వర్గం నిన్న 95 నిముషాలసేపు, నేటి ఉదయం ఒక గంటసేపు కలసింది.

—....

తిరుపతిలో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికగూర్చి చర్చలు

మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప వెల్లడి

మద్రాస్, అక్టో 5

తాము, కామరాజ్, సంజీవరెడ్డి పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ నాయకుడు అతుల్యఘోష్ తిరుపతిలో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికగూర్చి చర్చించామని మైసూర్ ముఖ్యమంత్రి ఎస్. నిజలింగప్ప నేడిచ్చిన పత్రికా విలేఖరులకు తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవముగా జరుగాలని తాము వాంఛించామని నిజలింగప్ప అన్నారు. అతుల్యఘోష్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యే అవకాశమున్నదీ లేనిదీ మీకు చెప్పనిరాకరించారు.

తిరుపతి నిర్దర్శించినతర్వాత ఈ నల్లూరు కాంగ్రెస్ నాయకులు మహాబలిపురం వెళ్ళి ఇక్కడికి వచ్చారు.

—.—

భారతదేశంలో లెబనాన్ రాయబారి

న్యూఢిల్లీ, అక్టో 5

లెబనాన్ రాయబారి మహ్మద్ హఫీజ్ తన అధికార నియామక పత్రాలు నేడు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు అందజేశారు.

ఇందోర్‌లో 144వ సెక్షన్ అమలు

ఇందోర్, అక్టోబరు 5

స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు రాళ్లురువ్వడం లూటీల వంటి కొడిచర్యలకు దిగడంవల్ల బహిరంగ సభలు ఊరేగింపులు లాఠీలు తీసుకొని వెళ్ళడాన్ని నిషేధిస్తూ జిల్లా మెజిస్ట్రేటు మూడురోజులవరకు 144 వ సెక్షన్ ను అమలుపరచారు.

మలేసియా సమాఖ్య:

ఇండోనీషియా వ్యతిరేకించి తీరుతుంది: సుకర్నో

జకార్తా, అక్టో 5

మలేసియా నిర్మాణం సారవార్, ఉత్తర బోర్నియో ప్రజల అభిష్టాలకు వ్యతిరేకముగా ఉన్నందున మలేసియా సమాఖ్యను ఇండోనీషియా వ్యతిరేకించితీరుతుందని ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో నేడిక్కడ అన్నారు.

మలేసియా, ఇండోనీషియా, ఫిలిప్పైన్స్ మధ్య జరిగిన శిఖరాగ్రసమావేశంలో ఆమోదించిన విధంగా ఐక్యరాజ్యసమితిబృందాలుఆ ప్రాంతాలలో ప్రజల అభిప్రాయాన్ని సేకరించలేదని సుకర్నో అన్నారు.

అందువల్ల ఉత్తర బోర్నియాలోని అత్యధిక ప్రజలు మలేసియాలో చేరడానికి ఇష్టపడుతున్నారన్నసమితి నివేదికను ఇండోనీషియా సమ్మతించదని ఆయన వెల్లడించారు.

.....

జోగిపేటలో బహుళార్థ సహకార సంఘ ఎన్నికలు

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, అక్టో 5

జోగిపేట పట్టణ బహుళార్థ సహకార సంఘ ఎన్నికలు సంఘ అధ్యక్షులు శ్రీ ముత్తంగిలక్ష్మ అధ్యక్షతన జరిగినది. పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ జె. లింగారెడ్డి సహకార సంఘయిన్స్‌పెక్టరు శ్రీ రామారావు హాజరయి సహకార సంఘముల ప్రాముఖ్యతను తెలిపిరి. సభ్యులు చేయవలసిన కర్తవ్యమును వివరించిరి. సంఘ కార్యదర్శి శ్రీ బండారు గాలయ్య నివేదికలో సంఘ పరిస్థితిని పట్టికను సభ్యులకు లాభాన్ని వినిపించిరి.

కొత్త కార్యవర్గానికి ఈక్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు:

అధ్యక్షులు: ముత్తంగి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు: కాల్వమల్లారెడ్డి, కార్యదర్శి: బండారుగాలయ్య, సభ్యులు వి. చెన్నప్ప, డి. గాలయ్య, పిన్నూరు: జోగయ్య, కథల పోశెలు.

మరో బౌద్ధ సన్యాసి ఆత్మాహుతి

సైగాన్, అక్టో 5

నేటి మధ్యాహ్నం సైగాన్ మార్కెట్‌కు ఎదురుగుండా ఒక బౌద్ధ సన్యాసి ఆత్మాహుతి చేసుకున్నాడు ఆయన కారులో నుండి దిగిన వెంటనే పెట్రోలు మీద పోసుకొని, ఇతరులు ఆపేలోపునే నిప్పంటించుకొన్నాడు. ఆ ప్రాంతములో కొంతమంది పోలీసులు వున్నారు. అంతకు కొద్ది నిమిషాల ముందే ఆ మార్కెట్ ప్రాంతం నుండి సాయుధులయిన పోలీసులు పెక్కుమంది వెళ్లారు. ఈ సన్యాసి యువకుని వలె గోచరించాడు. కొద్దినిమిషాల్లోనే మరణించాడు.

—....

రెండవ పరంపర ఆవో-748 విమానాలు

కాన్పూరు కేంద్రంలోనిర్మాణం

కాన్పూరు, అక్టోబరు 5

రక్షణ సామగ్రుల ఉత్పత్తిశాఖ మంత్రి, శ్రీ కొత్త రఘురామయ్య యిక్కడ విమానాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. రెండు రోల్స్ రాయిస్ డార్టు-7 ఇంజనులు అమర్చిన తొలి ఆవో-748 విమానాన్ని (రెండవ పరంపరకు చెందిన) జాతీయ సైనిక విద్యార్థి దళం, ప్లయింగు క్లబ్బుల కోసం తయారవుతున్న గ్లయిడర్లనూ చూశారు.

ఈ విమానాల ఉత్పత్తి కేంద్రం యిది వరకే మొదటి పరంపరకు చెందిన మూడు ఆవో-748 విమానాల నిర్మాణం పూర్తి చేసింది. ఆపరంపరలో నాల్గవ లేదా ఆఖరి విమానం యిప్పుడు తయారీలో వుంది. ఈ విమాన నిర్మాణం గూడా పూర్తి కాగానే, యీ కేంద్రం రెండవ పరంపరకు చెందిన ఆవో-748 విమానాలను మాత్రమే తయారు చేస్తుంది.

దసరా పండుగకు క్రొత్త సరుకులు
నీలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

బూర్గుల గ్రామ పంచాయతీ రద్దు

మహబూబునగరం కలెక్టరు ఉత్తర్వు

(ప్రత్యేక విలేఖరి)

షాద్‌నగరం, అక్టో 5

షాద్‌నగరం తాలూకాలో చేరిన బూర్గుల గ్రామ పంచాయతీ వ్యవహారాలను పరిశీలించి డివిజనల్ పంచాయత్ ఆఫీసర్ నివేదికను సమర్పించగా నిబంధనల ప్రకారం పంచాయత్‌కమిటీ సర్‌పంచుకు నోటీసునిచ్చి ఆరోపణలకు సరియైన సమాధానము రానందువల్ల మహబూబునగర జిల్లాకలెక్టర్ గ్రామ పంచాయతీని రద్దు పరచినారు.

వారి ఉత్తర్వులో పేర్కొనబడిన కారణములు ఇవి;

పంచాయతీ ఎన్నికలైనప్పటినుంచి పది నెలలు గడచిననూ పంచాయతీ సమావేశము జరుపకపోవుట; గ్రామ సభలు జరుపకపోవుట; వార్షిక నివేదిక సమర్పించకపోవుట; లెక్కలు సరిగా వుంచకపోవుట; 1978 . 20 రూ పాయల అక్రమ వ్యయము జూపుట; చట్టవిరుద్ధముగా పెద్ద మొత్తములను సర్‌పంచ్ అగు రామప్రసాదు వాజారీ బ్యాంకునుంచి తీసి తమ వద్ద నుంచుకొనుట; డబ్బు తమ వద్ద నుంచుకొని కూడా విద్యుద్దీపముల బిల్లును చెల్లించక పోవుటచే రు. 1100.0 బాకి పడిపోవుట గ్రామ పారిశుద్ధ్యముత్రోవలు బాగు వరుచుటకు ఏలాటి కృషి చేయక పోవుట, మొదలగునవి.

పంచాయతీని రద్దుపరచి గజెటులో వేసి రమారమి రెండు వారములు దాటెను. విద్యుచ్ఛాఖవారు బాకీ చెల్లించని కారణాన గ్రామంలో దీపములను వెలిగించుట నాపివేసినారు. ఊరంతా అంధకారమయం అయింది.

పంచాయతీ నిజస్థితులను కలెక్టర్ గారికి తెలిపిన కొందరు పంచాయతీ సభ్యులమీద సర్పంచ్ గారాగ్రహపూరితులై వారిమీద దౌర్జన్యము జరిపించుటకు జూచుచున్నారు. గ్రామంలో స్పెషల్ పోలీసు బందోబస్తు చేయబడినది.

కమ్యూనిటీ రేడియో అదృశ్యం

షాద్‌నగరం బ్లాక్ నుంచి 1955లో బూర్గుల గ్రామ పంచాయతీ కొక రేడియో నిచ్చియుండిరి. దాని విలువ నాల్గు వందల ఏబది రూపాయలు- ఒక వంతు ప్రజలచందాలు, రెండువంతులు ప్రభుత్వము భరించినది. ఆ రేడియో సుమారు నాల్గు నెలలు ప్రజోపయోగంగా వాడబడింది. తదువరిఅదృశ్యమయి ఇప్పటికిని ఎవరికీ కంటబడలేదు. దీనివిషయం సర్‌పంచ్‌గారిని విచారిస్తే రేడియో రిపేరులో వుందని చెపుతారు ఇష్టమువస్తే; లేకుంటే అడగటానికి మీ రెవరంటారు. బూర్గుల గ్రామపంచాయతీ కథ అలా ఉంది.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైన మీ కెట్టికారణమువల్ల నైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GO T REGD) గారిని సంప్రదించిన తత్ఫలమును, పుట్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.

మేనేజర్ కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

నాంపల్లి చమన్, సయీదియాలాజ్జీ ఎదుట, పల్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

మల్టి కాంప్లెక్స్

ఇంజక్షను

నరముల బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,

రామ్ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ- 2.

IT FLOWS AS YOUR THOUGHTS FLOW.

INCO'S Statesman easy flow FOUNTAIN PEN INK

Sponsored by Ind. & Com. Govt. of A. P.

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ బ॥ చవితి రా 8-30 కృష్ణిక రా 12-56 వ వ 2-7 మొ: 3-34 వరకు (శాలివాహన శకము: 14-7-1885. 6-10-1963 ఆదివారము

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ బ॥ పంచమి సా 5.41రోహిణి రా 10-58 వ వ 2-37 మొ: 5-5 వరకు తె వ 4-14 మొ: 5-54 వరకు (శాలివాహన శకము: 15-7-1885) 7-10-1963 సోమవారము

"విను మాంసరోణిత వివర్ధన మగునైహికము నందుఁ దత్పరులు పరంబని యొకటికలిమి దలఁపరు, గొనరు బుధులమాట నాస్తికులు వినయనిధీ".

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

6 అక్టోబరు 1963

ఆది వారము

నైతిక ప్రమాణాలు

—(o)—

జాతిపిత గాంధీజీ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మొన్నటి అక్టోబరు రెండునాడు ఢిల్లీలో ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభయందు ప్రసంగించినారు. గాంధీజీ జయంతి సందర్భమున ఢిల్లీ బహిరంగ సభయందు ప్రధాని శ్రీ జవహర్‌లాల్ చేసిన ప్రసంగము అనేక విషయాల దృష్ట్యా చాల ముఖ్యమైనది; గమనించవలసినది అని చెప్పవలెను. ఈ నాడు మన జాతీయ రంగమున మనము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తమ ఢిల్లీ ప్రసంగములో వివరముగా ప్రస్తావించినారు. మన సరిహద్దులలో పొంచియున్న శత్రువులను గురించి, కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్ ల ప్రణయాన్ని గురించి, కమ్యూనిస్టు చైనా, సోవియట్ రష్యా కయ్యానికిగల కారణాలను గూర్చి, అగ్ర రాజ్యాలయిన అమెరికా, రష్యాల సుహృద్భావ సంబంధములవలన అంతర్జాతీయ రంగమున కలిగిన మార్పులను గురించి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ ఢిల్లీ బహిరంగ సభయందు సాధికారికమైనవని చెప్పదగిన తమ అభిప్రాయాలను ప్రకటించినారు. ఇవేగాక అణు విజ్ఞానములో భారత, చైనాల తారతమ్యము, కామరాజ్ పథకము, మన దేశములో యిటీవల పెరిగిన పన్నులు మొదలయిన విషయాలు గూడ ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగములో ప్రధాన స్థానమును వహించినవి.

ఒక విధముగా యివి అన్నియును చాల ముఖ్యమైన విషయాలేనని చెప్పవచ్చును. కాని వీటన్నింటి కంటెను సందర్భోచితమైన మరొక విషయాన్ని ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీ బహిరంగ సభలో వివరించినారు; యిది నైతిక ప్రమాణాలకు సంబంధించినది. మన దేశములో, మన సమాజములో నైతిక ప్రమాణాలు పతనమగుచున్నవని, యిది చాల విచారకరమైన విషయమని శ్రీ నెహ్రూ అన్నారు. మన సమాజములో నైతిక ప్రమాణాల పతనము నిజముగానే చాల తీవ్రమైన, ఆందోళనకరమైన విషయము సమాజములో నైతిక ప్రమాణాలు పతనమయినచో యీ ప్రభావము మన రాజకీయ పక్షాలమీద, మన ప్రజాహిత జీవనముమీద గూడ ప్రసరించక తప్పదు. ఈ రోజు మన దేశములోని రాజకీయ పక్షాలు యెదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితికి కారణము నైతిక ప్రమాణాల పతనమేనని చెప్పక తప్పదు. మన దేశములోని వివిధ రంగాలయందు తలయెత్తుతున్న యిబ్బందులకు మూలము నైతిక ప్రమాణాల పతనము. నానాటికి దిగజారుచున్న నైతిక స్థాయిని అరికట్టకపోయినచో పరిస్థితి మరింత విషమించక తప్పదు. ఇందుకు ప్రజల సహకారము అవసరము; మన రాజకీయ, సామాజిక జీవితములో నైతిక ప్రమాణాలను కాపాడి, వాతావరణము కలుషితము గాకుండా చూచుటకొరకు ప్రజల సహకారము అత్యంత ఆవశ్యకమైనది. అవినీతిని, లంచగొండితనాన్ని రూపుమాపుట కొరకు ప్రజలు సహకరించవలెనని శ్రీ నెహ్రూ ఉద్బోధించినారు. గాంధీజీ జయంతినాడు, గాంధీజీకి ప్రియమైన నైతిక విలువలను గుర్తించి శ్రీ నెహ్రూ ఉద్బోధించడము మిక్కిలి సమంజసముగా నున్నది.

మన రాజకీయ పక్షాల యందు కొట్టవచ్చినట్లు కనబడుచున్న నైతిక ప్రమాణాల అభావానికి ఒక చిన్న విషయాన్ని ఉదాహరణగా పేర్కొనవచ్చును; కమ్యూనిస్టు చైనా దురాక్రమణ ప్రమాదమునుండి దేశాన్ని సురక్షితము చేయడానికి రక్షణ సన్నాహాలు ఉధృతముగా చేయవలెనని ప్రతిపక్షాలు ఒక వైపున ఆందోళన చేయుచున్నవి. మరొకవైపున దేశ రక్షణకొరకు ప్రభుత్వము చేయుచున్న రక్షణ సన్నాహాలను ప్రతిపక్షాలు బలహీనపరచుచున్నవి; పన్నులకు వ్యతిరేకముగా ప్రతిపక్షాలు శుష్కమైన నినాదాలను వల్లించుచున్నవి. మన దేశ రక్షణ బాధ్యత మన దేశ ప్రజలది; దేశ రక్షణ కర్తవ్యాన్ని యితర దేశాలకు అప్పగించలేము. శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినట్లు స్వాతంత్ర్య రక్షణకొరకు పన్నులను భరించక తప్పదు. రాజకీయ పక్షాలు రాజకీయ నాయకులు "రాజకీయాల"కంటెను యెక్కువ ప్రాధాన్యతను నైతిక ప్రమాణాలకు యివ్వనంతవరకు మన ప్రజాస్వామ్యము పటిష్టము కాజాలదు,

చౌధరిగూడెం పద్మశాలి యువజన సంస్థ ఎన్నికలు

చౌధరిగూడెం, అక్టో 5

చౌధరిగూడెం పద్మశాలి యూత్స్ ఆర్గనైజేషన్ కార్యాలయ ఆవరణలో జరిగిన బహిరంగ సమావేశమునకు శ్రీ యేర్వ నర్సప్ప (మాజీ అధ్యక్షులు) అధ్యక్షతవహించారు. ఆర్గనైజేషన్ ప్రాముఖ్యతను గూర్చి శ్రీ ఎ. జనార్ధన్‌రావు (అధ్యాపకులు), శ్రీ వి. బాలకృష్ణయ్య (అధ్యాపకులు), శ్రీ జి. వి. కిషన్ (అధ్యాపకులు), శ్రీ ఎస్. సంగయ్య [నియోజకవర్గ సభ్యుడు] ప్రభృతులు ప్రసంగించారు. తరువాత నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నుకోబడ్డారు:

శ్రీ యేర్వ నర్సప్ప అధ్యక్షులు, శ్రీ ఎ జనార్ధన్‌రావు ఉపాధ్యక్షులు, శ్రీ వి. బాలకృష్ణయ్య కార్యదర్శి, శ్రీ పండాల భీమయ్య సంయుక్త కార్యదర్శి, శ్రీ వి. నారాయణ కోశాధ్యక్షులు. శ్రీ జి. వి. కిషన్ సంయుక్త కోశాధ్యక్షులు మరియు ఐదుగురు కార్యవర్గ సభ్యులు సకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

మార్చికల్లా 3 వేల సహకార సేద్య సొసైటీల స్థాపన

న్యూఢిల్లీ, అక్టో 5

వచ్చే సంవత్సరం మార్చికల్లా మూడువేలకుపైగా సహకార సేద్య సొసైటీలు నెలకొల్పబడనున్నాయి. ఈ సంవత్సరం జూన్ నాటికి ప్రయోగపేటు ప్రాంతాల్లో, ఇతరత్రా సొసైటీలు ఏర్పడినవి. దేశంలో సహకార సేద్య ఉద్యమము పెంపుదలకోసం ప్రచారాన్ని ఉద్ధృతం చేయడానికి కేంద్ర మంత్రిత్వశాఖ ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలుస్తున్నది.

దేవరకొండ విశాల సహకార పరపతిసంఘ ఎన్నికలు

దేవరకొండ, అక్టో 5

శ్రీ లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన 25వ వార్షిక మహాసభ జరిగినది. సభలో 70 మంది సభ్యులు పాల్గొన్నారు. మొదటి సహకార గేయముతో సభ ప్రారంభించబడినది.

1962 - 63 వ సం॥ వార్షిక నివేదిక మరియు 1963 - 64 బడ్జెటు ఏకగ్రీవముగా అంగీకరించబడినది. తరువాత నుదహరించిన కమిటీ ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినది;

లక్ష్మీనరసింహారెడ్డి [అధ్యక్షులు]. కొండలరావు (ఉపాధ్యక్షులు), రంగారెడ్డి డైరెక్టరు, రంగారావు, పి. మల్లప్ప (డైరెక్టరు), కానాబుచ్చాలు, ముక్క కిష్టయ్య, శవ్వపర్వతాలు.

తర్వాత పి.రాఘవరెడ్డి కార్యదర్శి సభలో పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెల్పుతూ ఈ సంఘములో సుమారు 28000/- వాటాధనములో 7 సం॥ ల లాభము రూ॥ 11000/- వచ్చినదని, సకాలములో రైతులకు అప్పులు ఇవ్వటంవలనసహకరించుచున్నదనిఅన్నారు. తదుపరి ఎట్‌హోం తర్వాత మహాసభ ముగిసినది.

కరీంనగరం ఉన్ని పారిశ్రామిక సహకారసంఘం నూతన ఎన్నికలు

కరీంనగరం, అక్టో 5

కరీంనగరము ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ కార్యాలయ ఆవరణలో శ్రీ బైరి మొండయ్య అధ్యక్షతన తొమ్మిదవ వార్షిక మహాసభ జరిగినది. సంఘ అధ్యక్షులు శ్రీ బైరి మొండయ్య సహకార పతాకమును ఎగుర వేశారు. సాయంత్రం శ్రీ వి. ముకుందరెడ్డి ప్రారంభోత్సవము చేశారు.

జిల్లా వెనుకబడిన తరగతుల సంఘ కార్యదర్శులు శ్రీ డి. రంగారావు, శ్రీ వి. కొమురయ్యలు సహకార పద్ధతులను గూర్చి వివరముగా ఉద్బోధించిరి.

ఎగులాస్ పురం ఉ. పా. సంఘ కార్యదర్శి శ్రీ గుంటి ఆయిలయ్య మరియు మొగిలిపాలెం ఉ॥ సం॥ మాజీ మేనేజర్ శ్రీ పి. సమ్మయ్యలుపాల్గొనిరి.

1963 - 64 సం॥ నకు నూతన కార్యవర్గ కమేటిని ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు: శ్రీ బైరి మల్లయ్య, ఉపాధ్యక్షులు: పెద్ది ఆయిలయ్య, కార్యదర్శి: బైరి మొండయ్య, కోశాధికారి: దయ్యాల మల్లయ్య. సభ్యులు: శ్రీయుతులు నిట్టు కొమరయ్య, పెద్ది ఆళాలు, కామల్లి బొందయ్య, ఎన్గుల రాజమల్లయ్య, ఒగ్గు దచ్చయ్య, యెనుగుల ముత్తయ్య, ఆయిలయ్య.

కొండగల్ సమితి అభివృద్ధికార్యక్రమాలు

మహబూబ్‌నగరం, అక్టో 5

కొండగల్ బ్లాకు పంచాయతీ సమితి ఏర్పడిన నాటినుండి గ్రామీణ ప్రజాహిత దృక్పథములో చాలావరకు అభివృద్ధి కార్యక్రమములు కొనసాగింపబడినవి. ఇంత వరకు ఈ సమితిలో 53 గ్రామాలలో 80 వరకు మంచి నీటి బావులు త్రవ్వించబడినది. 2లక్షల వ్యయంతో 26 స్థలాలలో రోడ్లు వేయబడినవి. రోడ్లు వేయబడిన ప్రదేశము మొత్తము 32 మైళ్ళని లెక్కలు తేల్చబడినవి.

గ్రామాలలో రైతాంగానికి నీటి వసరుల సదుపాయానికి 47 చెరువులు నిర్మించబడినవి. 10 గ్రామాలలో చిన్న నీటి వనరులకి 10 చిన్న కుంటలు వేయబడినవి. 14 గ్రామాలలో ప్యాకేజీ ప్రోగ్రాం నిమిత్త కృషి సాగించబడుచున్నది.

ఈ సమితిలోగల గ్రామాలన్నింటిలో ఇదివరలోనుమన్న వరిపంట కన్నా ఇంకా 150 యకరముల భూమిని అధికోత్పత్తికి ప్రస్తుతం వినియోగించబడుచున్నది.

సమితి అధ్యక్షులగు శ్రీ శ్రీనివాస రెడ్డి గారు కొండగల్ సమితి యువక మండల్ వారికి హస్నాబాద అనే గ్రామములో రెండు యకరముల భూమి ఇచ్చారు. ఆదర్శ వ్యవసాయానికై ఈ భూమిలో యువక మండలి సభ్యులు నిర్విరామంగా కృషి చేయుచున్నారు.

షాద్‌నగరు బ్లాక్

షాద్‌నగర్ పంచాయతీ సమితి అయిదవ స్థాయి సంఘ సమావేశము ఈ నెల 27వ తేదీన శ్రీ రాం దేవరెడ్డి గారి అధ్యక్షతలో జరుపబడినది. చెరువులు, కుంటల మరమ్మత్తుపై జనరల్ ఫండ్ నుండి రూ. 10000 తీసుకొనుటకై తీర్మానము ప్రతిపాదించబడి ఆమోదించబడినది.

గుండన్నపల్లి ఉన్ని సహకార మహాసభ

గుండన్నపల్లి, అక్టో 5

గుండన్నపల్లి [తాలూకా సిరిసిల్ల]లో ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ మహాసభను శ్రీ గోవర్ధన్ యాదవ్ ప్రారంభించారు. శ్రీ పల్లపోశాలు అధ్యక్షత వహించారు. శ్రీ వి, కొమురయ్య (మేనేజర్) 62-63 నివేదికను సమర్పించారు. శ్రీ వి. రాములు ఉన్ని పరిశ్రమ అభివృద్ధిని గురించి ప్రసంగించారు.

అధ్యక్షులు: శ్రీ పల్లపోశాలు (విలాసాగర్), ఉపాధ్యక్షులు: శ్రీ గాజర్ల మల్లయ్య (అచ్చన్నపేట), కార్యదర్శి: శ్రీ గుంటరాజమల్లయ్య (గుండన్నపల్లి), కోశాధికారి: శ్రీ మ్యాకల మల్లయ్య (నాగయిసల్లి), మరియు ఏగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

అక్టోబరు 8 నాడు నెహ్రూ, పాటిల్ భేటి

న్యూఢిల్లీ, అక్టో 5

కామరాజ్ పథకంపై తానుఇటీవల కలకత్తాలోచేసిన ప్రసంగాల తీరును వివరించడానికి కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడైన శ్రీ ఎస్. కె. పాటిల్ అక్టోబరు 8 నాడు ప్రధాని నెహ్రూను కలుసుకొనున్నారు.

హుజూరాబాద్ సమితిలో గ్రంథాలయ ఉద్యమం

కరీంనగరు, అక్టోబరు 5

శ్రీ చెన్నకేశవ రెడ్డి అధ్యక్షతన జరిగిన హుజూరాబాదు పంచాయతీ సమితి సమావేశములో శ్రీ వి. వెంకట రామారావు [కరీంనగర జిల్లా లోకల్ బోర్డు అథారిటీ వైస్ చైర్మెన్] ఉపన్యసిస్తూ జిల్లా లోకల్ బోర్డు అథారిటీ కార్యక్రమాలను, దాని పరిపాలనను గూర్చి వివరించారు. పరిపాలనా గ్రామములో ఒక పౌర గ్రంథాలయం స్థాపించబడునట్లు అచటి పంచాయతీలు ఇతర స్థానిక సంస్థలు, ప్రజా నాయకులు కృషిచేయాలని సర్పంచులకు విజ్ఞప్తి చేశారు. కాని నేటి గ్రంథాలయ కార్యక్రమాలలో జీవకళ కానరావటము లేదనీ, కేవలం భౌతికముగ గ్రంథాలయములు వీరువాలలో గ్రంథములతో నింపిన లాభము లేదనియు ఉత్సాహము కార్యదీక్షగల గ్రంథ భాండాగారులు ముందుకు రావలసిన అవసరము కలదనియు ఆంధ్రదేశానికే గర్వకారణమైన ఆంధ్రుల సంస్కృతిలో గ్రంథాలయం ప్రత్యక్షముగనంతటి పునాదులు వేయబడిన ఈ ప్రదేశములో ప్రభుత్వము కొంతవరకు దీని ప్రాముఖ్యతను గుర్తించి ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ చట్టమునుచేసి స్టేటు లైబ్రరీ కమిటీ జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీలను నిర్మించి, పౌర గ్రంథాలయ డిపార్టుమెంటును విద్యాశాఖనుండి విడదీసి, దానిని ప్రత్యేకముగ డిప్యూటీ డైరెక్టరుతోసహా సిబ్బంది నొసంగి పౌర గ్రంథాలయాల నిర్వహణకు స్పెషల్ గ్రాంటుల నొసంగుచు, గ్రంథాలయ ఉద్యమమును నిర్వహించుచున్నది.

పాత గ్రంథాలయ చట్టము ప్రకారము వసూలగు ఇంటిపన్నుపైరూపాయికి నాలుగు నయాపైసల చొప్పున ప్రతి గ్రామపంచాయతీ మరియు పురపాలక సంఘము గ్రంథాలయపన్నును వసూలుచేసి ఖజానాలో జమగట్టించవలసి యుండును. ఈడబ్బుకు సమమైన మొత్తమును ప్రభుత్వముకల్పి జిల్లా లోకల్ బైబ్రరీ అథారిటీలకు ఇచ్చును. ఆధనముతోనే జిల్లాలో గ్రంథాలయములు నిర్వహింపబడవలసియున్నది.

కానీ తెలంగాణాలో చాలా తక్కువ మొత్తము వసూలగుచున్నదనియు పంచాయతీ అధికారులు, పంచాయితీలు ఇంతవరకు శ్రద్ధ తీసుకోవటము లేదనియు, చట్టము కాగితములమీదనే మిగిలి పోవుచున్నదనియు ప్రజానాయకులైన పంచాయతీ సమితి సభ్యులు, పంచాయతీ కమిటీ సభ్యులు కారోబారులు, పంచాయతీ అధికారులు తక్షణమే ఈ చట్టమును అమలులో పెట్టుటకై తగు చర్య గైకొని కార్యక్రమ మారభించాలనియు సర్‌పంచులతో విజ్ఞప్తి చేశారు. ఇపుడిపుడే ఈజిల్లాపంచాయతీ అధికారులు గ్రంథాలయపన్నువసూలు చేయుటలో ప్రత్యేక శ్రద్ధగైకొంటున్నారనియు తాము పర్యటించి ప్రచారము గావించి సంపదించిన పంచాయతీ సమితుల సభ్యులు, అధికారులు కూడా చాల ఉత్సాహమును ప్రకటించి ఈపన్ను వసూలు చేయుటనారంభించారనియు, గ్రామాలలో గ్రంథాలయముల నెలకొల్పుటకై ఎల్. ఎల్. ఎ. కార్యాలయముతో సలహాలు పొందుచున్నారనియు అన్నారు.

శ్రీ రాజారావు మెట్టుపల్లి గ్రామ సర్పంచ్, శ్రీ నరసింహారెడ్డి చల్వూరు, మున్నగువారు చర్చలలో పాల్గొన్నారు. శ్రీ చెన్నకేశవరెడ్డి పంచాయతీసమితి అధ్యక్షులు సెస్సుకలెక్షన్ చేయాలని సర్పంచులను కోరారు. జిల్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు పంచాయతీ ఆఫీసరు వగైరా ఈ విషయంలో శ్రద్ధగైకొనుటకు హామినిచ్చారు.

మహబూబ్‌నగర్‌లో కలరా వ్యాధి: మున్సిపాల్టీ అశ్రద్ధ

(గోలకొండ పత్రిక విలేఖరి)

మహబూబునగరం, అక్టో 5

ధాదాపు పదిహేను రోజుల నుండి మహబూబునగరం పట్టణములోకలరా వ్యాధి అక్కడక్కడ ఉన్నట్లు అలజడి ప్రారంభమైనది.

వారంరోజులకిందట ఒక వ్యక్తి మరణించాడు. మెట్టగడ్డ సమీపములోనున్న చేసిర్ శిక్షణ పాఠశాల భాగీ చేయించబడి రోగుల సౌకర్యార్థముయి అందులో మంచాలు ఇతరసౌకర్యాలు కల్పించబడినవి. కొన్ని పాఠశాలలకు శలవులు ఇవ్వబడినవి.

ఆరోగ్యశాఖవారు ప్రజలకు కలరా టీకాలను తీయుచున్నారు. ఈ వ్యాధిని అరికట్టడములో స్థానిక మున్సిపాల్టీ వారు తగిన శ్రద్ధ తీసుకోవడం లేదని తెలిసినది.

పిఠులలో పరిశుభ్రత శ్రద్ధ చూపబడుట లేదు. కాల్వలు కొన్ని స్థలములలో మురుగుడు వాసనతో నున్నవి. ప్రతి దినము ఒకరైనా ఈ వ్యాధివల్ల బాధ పడుచున్నారని తెలిసినది. పట్టణ కలరా వ్యాధిని గూర్చి పరిసర గ్రామాలవారికి చిత్రవిచిత్రములయిన వదంతులు ప్రచారము గావించబడుట వల్ల ఆయా గ్రామాల ప్రజలు భయపడుచున్నారు. మొత్తముమీద పట్టణములో మాత్రము ఈవ్యాధినిగూర్చి ఆందోళనకరముగా నున్నది.

ఆమనగల్లు చేనేత సహకార సంఘము భవననిర్మాణానికి ప్రభుత్వ సహాయం

ఆమనగల్లు, అక్టోబర్ 5

ఆమనగల్లు చేనేత సహకారసంఘం 15వ వార్షికమహజనసభ ఇటీవలజరిగినది. సభకు శ్రీమతి శాంతాబాయమ్మ అధ్యక్షత వహించిరి. లఘుపరిశ్రమల శాఖామాత్యులు యం.యస్. లక్ష్మీ నర్సయ్య సభను ప్రారంభించిరి. సభ్యులు, సహకారవేత్తలు మరియు పెక్కుమంది ఆహూతులు సభయందు పాల్గొనిరి.

డా॥లక్ష్మీనర్సయ్య సభను ప్రారంభిస్తూ నేటిభారతదేశ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ప్రతిపౌరుడు తమతమ బాధ్యతలను గుర్తెరింగి కర్తవ్యములను నిర్వహించవలెనని హెచ్చరించిరి. చైనా ఏనాడైనా మనపై దురాగతము చేపట్టునని, ప్రజలు అప్రమత్తులై వుండవలెనని చెప్పిరి.

ఆత్యవసరమైన చేనేత బట్టలకు రిబేటు సౌకర్యము కలుగజేయు ఆలోచన ప్రభుత్వమునకు ఎప్పటినుంచో కలదని, అట్టి దానిపై ఇటీవల నే ప్రభుత్వము ఒక నిర్ణయమునకు వచ్చినట్లు తెలిపిరి. కొద్దికాలంలో ఆ నిర్ణయము అమలులోకి రాగలదని, ప్రభుత్వము చేయు సహాయములను పద్దిని యోగము చేసుకొను బాధ్యత చేనేత సంఘములపై గలదని చెప్పిరి.

శ్రీమతి శాంతాబాయమ్మ మాట్లాడుతూ సంఘంవారు కోరినప్రకారము ప్రస్తుతము గృహవసతి కలుగజేయుటకు వీలుండదనియు, అవసరమైన ఫ్యాక్టరీ నిర్మాణభవనమునకు కొంత ఆమ్ము కొంతవిరాళము రూపములో ప్రభుత్వము ద్వారా యిప్పించుటకు గట్టి ప్రయత్నము చేయగలనని వాగ్దానము చేసిరి.

హైద్రాబాదు కేంద్రసంఘ ఉపాధ్యక్షులు శ్రీ మాణిక్యరావు చిలువేరు మాట్లాడుతు నేత పారిశ్రామికులకు కూడా తదితర ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులవలె ప్రావిడెంటు ఫండ్ సౌకర్యము కలుగజేయవలెనని ప్రభుత్వమును కోరిరి. నికరలాభమునుండి కేటాయించబడు విద్యానిధిని నేతపారిశ్రామికుల బిడ్డల సౌకర్యమునకు వుపయోగపడునట్లు చేయవలెనని కూడ ప్రభుత్వమునుకోరిరి.

మహజనసభకు నేత పత్రిక ఎడిటరుగారైన శ్రీ పి. వి. నర్సయ్య, జిల్లా సహకారసంఘముల డిప్యూటి రిజిస్ట్రారు, వాణిజ్య పరిశ్రమలశాఖ ఆసిస్టెంటు డైరెక్టరు, స్థానిక పంచాయితీ సమితి ఆఫీసరు తదితర పెద్దలు విచ్చేసి సభలో ఉపన్యాసములు యిచ్చిరి.

నూతన సంవత్సరమునకు యీక్రింది కార్యవర్గము వారిని మహజనసభ ఎన్నిక చేసుకొనిరి. 1. శ్రీ ఏలేవాను దేవుఅధ్యక్షులు, 2. శ్రీ గుజ్జరి రాములు ఉపాధ్యక్షులు, 3. శ్రీ గాజుల గంగయ్య కార్యదర్శి, 4. శ్రీ ఏలే చంద్రయ్య కోశాధిపతి, డైరెక్టర్లు: 5. శ్రీ అమనిరాములు 6. ముసని నారాయణ 7. గుజ్జంశంకరయ్య 8. గుజ్జరి బాలకృష్ణయ్య 9. నామని యెల్లయ్య 10. ఎదిరెపుల్లయ్య 11. మేకల బాలకృష్ణయ్య.

శ్రీ ఏలేవానుదేవు వందన సమర్పణతోసభముగిసినది.

కోరుట్ల చేనేత సహకార సంఘ వార్షిక మహాసభ

కోరుట్ల, అక్టోబరు 5

కరీంనగరంజిల్లా కోరుట్ల చేనేత సహకార సంఘ 14వ వార్షిక మహాసభ స్థానిక మార్కండేయ దేవాలయములోగల సంఘ ఆవరణలో సంఘాధ్యక్షులు శ్రీ సి. ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. మహాసభను శ్రీ ఎక్కల్ దేవి లక్ష్మణ (మండల కాంగ్రెసు అధ్యక్షులు) ప్రారంభించారు. తరువాత యం. ఎల్. ఏ. శ్రీ ఏ. నారాయణ రెడ్డి, శ్రీ యల్. యస్ ఖ్యంతరావు (గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు) శ్రీ వాసన శంకరయ్య సహకార సంఘాల అవసరాన్నిగురించి మరియు సంఘ సభ్యుల కర్తవ్యమును గురించి ఉపన్యసించినారు. శ్రీ చిలువేరి మాణిక్యరావు [హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులు] చేనేత ఉద్యమము తక్షణ కర్తవ్యము గురించి ఉద్బోధించినారు.

కార్యదర్శి సమర్పించిన 1962-63 నివేదికను 1963-64 కొరకు బడ్జెటును మహాసభ ఆమోదించింది.

శ్రీ సి. ప్రభాకర్ అధ్యక్షులుగాను, శ్రీ పోతని రాజయ్య ఉపాధ్యక్షులుగాను, శ్రీ రేగుంట సాయన్న కార్యదర్శిగాను, శ్రీ బండిసంగయ్య కోశాధిపతిగాను మరియు శ్రీ ఆడెపు అప్పయ్య, శ్రీ కాచర్ల చిన్నమల్లయ్య, శ్రీ సదుల నర్సయ్య, శ్రీ అంకం గంగారాజం, శ్రీ ఆడెపు వెంకటన్న, శ్రీ జాలె చిన్నరాజం, శ్రీ పిసుక రాజయ్యలు సలహా సభ్యులుగా నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు.

కార్యదర్శిగారి కృతజ్ఞతాభివందనాలతో మహాసభ జయప్రదముగా ముగిసింది.

మెటుపల్లి సహకార మార్కెటింగ్ సొసైటీ వార్షిక మహాసభ

మెటుపల్లి, అక్టోబరు 5

కరీంనగరంజిల్లా మెటుపల్లి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ వార్షికమహాసభ సొసైటీ గోడౌన్ హాలులో అధ్యక్షులు శ్రీ ఏ. లక్ష్మీరాజు అధ్యక్షతన జరిగింది. యీ సొసైటీ మహాసభలు గత రెండు సంవత్సరములను డివాయిదావేస్తూ వచ్చినారు. కాబట్టి మూడు సంవత్సరముల నివేదికలను మహాసభ ఆమోదించింది.

తరువాత శ్రీ యం. జగన్ మోహన్ రావు అధ్యక్షులుగాను శ్రీ చేపూరి రాజయ్యగారు ఉపాధ్యక్షులుగాను శ్రీ గ. గుల భూమయ్య, శ్రీ ఏ. లక్ష్మీరాజం, శ్రీ జి. రామచంద్రం, శ్రీ డి. తిరుమల్ రావు, శ్రీ పి. హన్మంతరావు, శ్రీ యం. రాజారెడ్డి, శ్రీ జి. తిమ్మారెడ్డి మరియు శ్రీ డి. నర్సింగరావులు సలహా సభ్యులుగాను నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు.

రేవోజీపేటలో గ్రామీణ పశువైద్య ఆసుపత్రికి మంజూరు

ఆదిలాబాద్, అక్టోబరు 5

ఆదిలాబాద్ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వము ఒక గ్రామీణ పశువైద్య ఆసుపత్రిని మంజూరు చేసినది. భానాపూరు పంచాయత్ సమితికి చెందిన రేవోజీపేట గ్రామములో ఈఆసుపత్రి ప్రారంభించబడనున్నట్లు తెలుస్తున్నది. ఆ గ్రామ పంచాయతీ ఆసుపత్రికోసము ఉచితముగా ఒక భవనము ఇవ్వడానికి అంగీకరించినదికూడా. నవంబరు 1 వ తేదీను ఈ ఆసుపత్రి పని ప్రారంభం కాగలదు.

మ

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
ఆదివారము * 6-10-1963 * హైదరాబాదు

సీరియల్ నవల

మనుషులు-మనసులు

శ్రీమతి మునుపల్లె సరోజినీదేవి

(క్రితం ఆదివారము తరువాయి)

"నిన్న వచ్చినప్పుడూ ఇదే సమాధానంచెప్పారు గుర్తుందా?" మోహన్ నవ్వేడు.

"నిన్న మీరూ ఇదే ప్రశ్న వేశారు గుర్తుందా?" చిలిపిగా మాటకిమాట అందించింది మల్లమ్మ.

"మీ పేరేమిటో అడగవచ్చునా?"

"పేరుతో పనేమిటో-" ఓరగా చూస్తూ ప్రశ్నించింది.

"మాటకిమాట అందించే మగువ ఎవరా అని" మోహన్ కిలకిల నవ్వేడు.

"మల్లమ్మ"

"ప్చ్, ఏం పేరు అది?"

"హం బాగా లేదా?"

"అందానికితగ్గ పేరుండవద్దూ?"

"అయితే ఏపేరు బాగుంటుందంటారు?"

"ఇప్పుడు తెలుసుకొని ఏమిటి లాభం-"

"ఏం? ఎందుకుండదూ? అయినా చెప్పండి చూద్దాం."

"ఇలా మాట్లాడితే మీ సిస్టర్ ఏమీ అనదా?"

"అంటే-"అర్థం కానట్లు చూచింది మల్లమ్మ.

"అదే సాఫ్ నర్సా, హెడ్ నర్సా?"

"హెడ్ నర్స్"

"సమాధానం చెప్పరేం?"

"ఏమిటి మీరడిగిన ప్రశ్న."

"ఇంత పరధ్యానంతో మీరు రోగుల్నేం పరీక్షిస్తారు?" మందులు సరిగానే యిస్తున్నారా లేక ఒకరి కివ్వవలసింది మరొకరికిస్తారా" మోహన్ సకపకనవ్వాడు.

"మీ బోటి వాళ్ళు ఎదురుగా ఉంటే జరిగేదంతే" కిలకిల నవ్వింది మల్లమ్మ.

మోహన్ కిందకివంగి ఏదో వెతుకుతున్నట్లు నూచేడు.

మల్లమ్మ అర్థంకాక తెల్లబోయింది.

"ఏమిటండీ-ఏమిటో వెతుకుతున్నారే! ఏం పారేసుకున్నారు?"

"ముత్యాలేమైనా రాలేయేమోనని."

"అబ్బో-చాలా గడసరుగే ఏమోననుకున్నాను. ఇంతకీ వచ్చిన పని వదిలిపెట్టి ఇలాగేనా ప్రవర్తించటం-"

"ఏం చెయ్యను? మనుషుల మతులు పోగొట్టే మల్లమ్మలు ఎదురైతే జరిగే పనులు ఇలాగే వుంటాయి."

"మతి ఎవరికండోయ్ పోతా-" నన్నగా, రివటలా ఉన్న మరో సిస్టర్ వచ్చింది.

"నాకేనండీ."

"ఏం? వ్యవహారం అంతదాకా వచ్చిందా?" గలగల నవ్వేసింది.

"కాసిని మంచినీళ్ళు ముంచుకోనా?" మోహన్ అడిగేడు.

"ఎక్కడ?" తెల్లబోయింది అప్పుడే వచ్చిన సిస్టర్.

"మీ సెలవరులో."

"అదేమిటో-" అర్థం కాక మల్లమ్మ వంక చూచింది.

"నీవు నవ్వుతుంటే సెలవరు ప్రవహించినట్లు అనిపించిందట. అందుకని మంచినీళ్ళు ముంచుకోనా అని అడుగుతున్నారు."

"అదా సంగతి. నాకా కవిత్వాలన్నీ తెలీవు" స్వచ్ఛంగా మల్లె పూవువిచ్చినట్లు నవ్వేసింది సుందరి.

"ఏమిటా నవ్వులు ఆ డయట్ లెడ్జర్ వ్రాసేరా? అందరికీ ఇంజక్షన్లు యిచ్చేరా?" అంటూ హెడ్ నర్సు వచ్చింది అక్కడికి.

అంతటితో సంభాషణకి బ్రేకు పడింది.

"మీకేం కావాలి మిస్టర్— ఇలాంటి సమయంలో మీరిక్కడ ఉండకూడదు. ఇది స్త్రీల వార్డు. అందులో విజిటర్స్ వచ్చేవేళ ఇది కాదు. వెళ్ళిపోండి" అంటూ మందలించింది హెడ్ నర్స్.

మోహన్ మారుమాటలేకుండా తిన్నగా వదిన దగ్గరికి వచ్చేడు.

"ఒదినా? వెళ్ళిరానా?"

"వెళ్ళుబాబూ. ఇంత ఆలస్యం అయిందేం?"

"సిస్టర్‌ని అడిగేను ఆవిడకి తెలీదట-" అబద్ధము ఆడాడు మోహన్.

"సరే వెళ్ళుబాబూ. రోజూ రావటందేనికి? కాళ్ళ త్రిప్పుట! డబ్బు దండగ, పైగా మాధవి నొచ్చుకుంటుంది. ఆవిడనేమీఅనకు. మీరిద్దరు అన్యోన్యంగా ఉండటమే నాకు కావలసింది బాబూ. నేను దురదృష్టవంతురాల్ని, ఆయన్ని మింగేశాను."

"ఏడవకు వదినా నీవు చేసిన దేమీలేదు భగవంతుడు చేసినదానికి నిన్ను నిందించుకుంటావేం? వెళ్ళిరానా?"

"ఊఁ"

"ధైర్యంగా ఉండు" అంటూ మోహన్ నిష్క్రమించేడు.

9

"మాధవీ."

"ఏం?"

"ఇలారా ఓసారి-" మోహన్ పిలిచేడు.

"దేనికి, పనిలో ఉన్నాను" మాధవి కటువుగా జవాబు చెప్పింది.

"ఏమయ్యా! ఆవిడ కెలాఉంది" సుమిత్ర అడిగింది అటువస్తూ.

"కులాసాగాఉంది. కానీ బాగా నీరస పడిపోయింది. ఆపరేషన్ చేస్తారట. ఎవరినైనా ఉంచుమన్నారు" మోహన్ గొంతు ఆందోళనని వ్యక్తం చేస్తున్నది.

"అలాగా ఎవరుంటారు? ఎవరి సంసార బాధ్యతలు వారివి" సుమిత్ర వెదవి విరిచింది.

"మాధవిని ఉంచుదామనుకుంటున్నాను" మోహన్ గంభీరంగా అన్నాడు.

"ఆ! మాధవి అందుకు అంగీకరిస్తుందా?" సుమిత్ర కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ఏమో మరి."

"నాకు నమ్మకంలేదు. అయినా పిలుస్తా ఉండు, మాధవీ" బిగ్గరగా కేక వేసింది.

మాధవి బైటికొచ్చింది.

"ఏమిటక్కా?" చేతిలో చేబిల్ క్లాత్‌తో అలాగే వచ్చింది.

"కౌసల్యకి ఆపరేషన్ చేస్తారట నీవు వెడతావా?"

"ఉహూ-నీడవు వెతావా?" సుమిత్ర కళ్ళల్లోకి ప్రశ్నార్థకంగా చూచింది.

"ఉహూ-ఈ పిల్లా, మేకాతోటి నాకెక్కడ వీలవుతుంది?" సుమిత్ర కట్టెవిరిచినట్లు చేప్పేసింది.

"ఏమిట్రా, ఏదో మాట్లాడుతున్నారే" సావిత్రి అక్కడికి చేరింది.

"కౌసల్యకి ఆపరేషన్ చేస్తారట" సుమిత్ర కక్కేసింది అసలు నిజాన్ని.

"అయ్యో పాపం, అలాగా" సావిత్రి కళ్ళల్లో సానుభూతి ప్రతిఫలించింది.

"ఎవరైనా అక్కడ ఉండాలంటున్నారట" మాధవి అందుకున్నది.

"మరెవరు పోతున్నారు?"

"ఎవరికి తీరుతుంది? ఎవరి బాధవాళ్ళది."

"పోనీ నేను వెడతాను" సావిత్రి ప్రస్ఫుటంగా పలికింది.

సుమిత్ర దిమ్మరపోయింది.

మాధవి హూరుమాటపలకలేదు.

"నీకేం పట్టింది? మధ్య నీకెందుకాత్రమ" సుమిత్ర ఉండబట్టలేక పోయింది.

"రేపు మనకేదైనావస్తే ఎవరైనా సాయం చెయ్యొద్దూ? ఈ శరీరం శాశ్వతమా? ఎప్పుడేది వస్తుందో" సావిత్రి బాధగా నవ్వింది.

"అది నిజమేననుకో. అయినా రేపు వీళు ఆవిడ చెయ్యబోతున్న దా?" సుమిత్ర ఎలాగైనా సావిత్రిని ఆపాలని ఆఖరిఅస్త్రం విసిరింది.

"ఆవిడే చెయ్యాలన్న నియమం లేదు. దేనికైనా పెట్టిపుట్టాలిగా. మనం ఒకరికి చేస్తే మనకు భగవంతుడు మరొకర్ని చూపిస్తాడు."

"అవునవును, నాకు పని ఉంది. తర్వాత మాట్లాడదాం" సుమిత్ర మెల్లగా జారుకుంది.

మాధవి మౌనముగా వెళ్ళిపోయింది,"

"బాబూ" సావిత్రి పిలుపుతో పడక కుర్చీలో మేనువాల్చి ఆలోచన్లతోమునిగి తేలుతున్న మోహన్ ఉలిక్కి పడ్డాడు.

"దేనికి వదినా!"

"ఎప్పుడు ఆపరేషన్ చేస్తారట!"

"రేపు."

"అలాగా, అయితే ఇవేళ సాయంత్రం నన్ను నీతో కూడా తీసుకెళ్లు బాబూ."

"అలాగే వదినా" గంజాయి మొక్కల్లో తులసి మొక్కలూ, గాజు పెంకుల్లో, వెలగలరత్నాలు, మసి బొగ్గుల్లో, మాణిక్యాలూ ఉంటాయన్న ఊహ మోహన్‌కి అప్పుడే తట్టింది.

"ఈ రాక్షసుల్లో ఎలా బ్రతుకుతున్నావు వదినా" నిట్టూర్చాడు మోహన్.

"రాక్షసత్వం అజ్ఞానంవల్ల, అహంకారంవల్ల వస్తుంది బాబూ, ఈ మట్టి శరీరాలే శాశ్వతమని భ్రమిస్తారు. మరుక్షణంలో జరగబోయేది ఎవరికి తెలుసు బాబూ." సావిత్రి నవ్వింది.

"ఆ విషయం అందరికీ తెలుసు' అయినా అడుగడుగునా మానవుడు మరిచిపోతుంటాడు. కాబట్టే ఇన్ని అకృత్యాలు, ఇన్నిఘోరాలు ఇన్ని హత్యలూ జరుగుతుంటాయి. మాయ మానవుడిని అడుగడుగునా మరులుకొల్పుతుంది. తన జాలములో చిక్కించుకుంటుంది" మోహన్ బరువుదిగినట్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చాడు.

"నీవు దేవుడిలా ఆపదలో అడ్డుకుంటున్నావు వదినా. జన్మజన్మాలకి నీ ఋణంతీర్చలేదు చిన్నవదిన. ఎలా చెయ్యటమా అని మధనపడిపోతున్నాను" మోహన్ మనస్సు సంతోషంతో గంతులు వేసింది.

"ఇదో పెద్ద గొప్పా బాబూ. మనం మానవులం. ఎప్పుడేది వస్తుందో తెలీదు ఒకరి ఆపదల్లో మరొకరు సాయపడటం అది మానవత్వం అనిపించుకుంటుంది. అంతే" సావిత్రి తేల్చేసింది.

"నీబోటి వాళ్ళకి అలాగే అనిపిస్తుంది"

"సాయంత్రం మరిచిపోకు బాబూ"

"అలాగే వదినా"

సావిత్రి వెళ్ళిపోయింది.

మోహన్ ఈలవేసుకుంటూ బైటికి వెళ్ళిపోయాడు.

10

"రేపుప్రొద్దున ఏమీ తినిపించకు నొప్పులు ప్రారంభం కాగానే మాకు చెప్పు" అంటూ సిస్టర్ సావిత్రిని హెచ్చరించి వెళ్ళింది.

అరాత్రంతా సావిత్రికి నిద్ర పట్టలేదు. లైట్లు వేస్తున్నారు. తీస్తున్నారు.

"నన్ను పోనియ్యండల్లో. నా బిడ్డ ఎట్లాగుందో నాకొడుకెట్లా ఉండాడో" క్రొత్తగా వచ్చిన పేషెంటు గోలపెడుతోంది.

సావిత్రి లేచికూర్చుంది.

"ఏమైందిట" ప్రక్కన నిలబడ్డ దాయాని ప్రశ్నించింది.

"తల పగిలిందిట"

"ఆ"

"అవును"

"ఎలా పగిలిందో-"

"రిక్షా టక్కరిచ్చాడట"

"రిక్షా టక్కరికే తల పగిలిందా"?

"ఒకవైపున రిక్షా మరోవైపు లారీ వచ్చేయట. మధ్యలో ఇది చిక్కుకుంది"

"అదృష్టవంతురాలే. బ్రతుకుతుందా?"

"బ్రతకవచ్చు."

"అరె, నన్ను ఇడవమంటుంటే" ప్రక్కమీద పడుకోబెట్టబోయిన దాయాని చెయ్యి విదిలించింది. ఆదాయి "అబ్బా"అంటూ చెయ్యి పటుకుంది.

"నీకేం పొయ్యే కాలం వచ్చిందేముండా. నాచెయ్యి ఇరిచేశావు గందే సచ్చినదానా" దాయీ శాపనార్థాలు పెడుతోంది.

"పట్టుకోండ్రా" సిస్టరే నిద్ర మత్తులో కోపంగా అరిచింది.

"అది తోసేస్తుంటే ఎట్టాపట్టుకోమంటా వమ్మా" దాయీ మండిపడింది.

"మరి పట్టుకోలేక పోతే ఏమిటి చేస్తావు ఓగోరమ్మా, నీవు కూడా ఇలారా" సావిత్రితో కబుర్లు చెప్తున్న గౌరమ్మని కేకేసింది సిస్టర్ నిసుగ్గా.

"ఏందమ్మా"

"మీరిద్దరూ పట్టుకొని దాన్ని మంచంమీద పడుకోబెట్టండి"సిస్టర్ ఆజ్ఞాపించింది.

గౌరమ్మ ముందుకి పోయింది.

"ఒసే, నీవారెక్క పట్టుకోయే నేను ఈరెక్కట్టుకుంటా" చెయ్యి నొప్పి పుట్టున్న దాయీ అన్నది.

"సరే లేవే సెల్లమ్మా పటుగోగట్టిగా కూలేయి" గౌరమ్మ ఓరెక్క అందిపుచ్చుకుంది.

"ఎములాళ్ళలాగా ఏందే మీరంతా నాఎంట పడ్డారు, ఇడవండెహె" అంటూ ఒక్కసారి విదిలించింది.

గౌరమ్మది అసలే సూలదేహం. పేడకుప్పలా వెళ్ళి అవతల మంచానికి కరుచుకుంది. "ఓలమ్మో సస్తినే" అంటూ.

"అయిందా మాబాగాకుదిరిందా రోగం" నవ్వింది ముత్తమ్మ.

"ఏమిటర్రా మీగోల ఉండండి" అంటూ సిస్టర్ గ్లూకోజు ఇంజక్షన్ తీసుకొచ్చింది.

"నీవు కూడ కూస్తరుచి సూడమ్మా, తెలుసుద్ది" పకపక లాడింది ముత్తమ్మ.

(ఇంకా వుంది)

నెదర్లాండ్స్ పార్లమెంటరీవిధానం

నెదర్లాండ్స్‌లోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కూడివున్న సభను "స్టేట్స్ జనరల్" అంటారు. ఈ ప్రతినిధులు రాష్ట్రంలోనుండి వివిధ తరగతి ప్రజల నుండి ఎన్నుకొనబడినవారు. "ఫ్యూడల్" సిద్ధాంతం ఆచరణలో వున్న కాలంలో, ప్రభువులు తమ ఖజానాను నింపుకోవాలనుకున్నప్పుడు లేదా ఏదైన అత్యవసర సమస్యను గురించి చర్చించాలనుకున్నప్పుడు, ఒక నియమమనేది లేకుండా, తమ ఇష్టానుసారం ఈ ప్రతినిధులను సమావేశపరుస్తూ వుండేవారు. పదహారవ శతాబ్దం నుండి పదునెనిమిదవ శతాబ్దము వరకూ ఐక్య నెదర్లాండ్స్ రిపబ్లిక్ పాలనలో, స్టేట్స్ జనరల్ శాశ్వత సభగా గుర్తించబడింది. ఐక్య నెదర్లాండ్స్‌లోని ఏడు రాష్ట్రాలకు చెందిన ఏడుగురు ప్రతినిధులతో కూడిన ఈ సభను "రాయబారుల సభ" అన్నారు. ఈ రాష్ట్రాలన్నీ అన్ని విషయాల్లోనూ సమాన ప్రతిపత్తి కలిగున్నా, భాగ్యంలోనూ, జనాభాలోనూ వాటిలో మిన్నైన హాలెండుకు ఎక్కువ ప్రాముఖ్య ఇవ్వడం జరుగుతుండేది. పదునెనిమిది వందల పదిహేనులో ఈ సభా విధానాన్ని ప్రవేశపెట్టటం జరిగింది. ఎగువ సభకు శాశ్వతగా ప్రతినిధులుగా, దేశంలోని ప్రముఖులను ప్రభువే నియమించేవాడు. దిగువ సభకుమాత్రం రాష్ట్రాల నుండే ప్రతినిధులను ఎన్నుకునేవారు. తమకు అనుకూలముగాలేని దిగువ సభవారి నిర్ణయాలను త్రోసివుచ్చటానికి మాత్రమే, ప్రభువు, ప్రథమ సభను ఉపయోగించుకునేవాడు. అంతకుమినహా ఎగువ సభకు వేరే కార్యకలాపాలేమీలేవు. విదేశాల్లో రేగిన విప్లవోద్యమాల కారణంగా, పదునెనిమిది వందల నలభై ఎనిమిదిలో రాజ్యాంగ చట్టాన్ని సవరించారు. దిగువ సభకు రాష్ట్రాల నుండి సభ్యులను ఎన్నుకోవటం నిలిపివేసి, ఒక నిర్ణీత మొత్తాన్ని పన్నుగా చెల్లించేవారిని మాత్రమే ప్రతినిధులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర సభకు, మునిసిపల్ కౌన్సిల్సుకు ఎన్నికల ద్వారా సభ్యులను ఎన్నుకునే విధానాన్ని ఆచరణలో పెట్టారు. ఎక్కువ మొత్తాన్ని పన్నుగా చెల్లించేవారిని ఎగువ సభకు ఎన్నుకోవటం జరిగింది.

పంతొమ్మిది వందల పదిహేడులో అన్ని రాష్ట్రాలకూ సమాన ప్రతిపత్తి నివ్వటం, ఆ విధానాన్ననుసరించి దిగువసభకు సభ్యులను ఎన్నుకున్నారు స్త్రీలు గూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్గించబడింది. దిగువ సభ సభ్యుల అర్హతలే ప్రథమ సభకు ఎన్నుకోబడే సభ్యులకు వర్తించేట్లు చేశారు. పంతొమ్మిది వందల ఇరవై రెండులో స్త్రీ, పురుషులిద్దరికీ సమాన ప్రాతినిధ్య మివ్వబడింది. ఎన్నికల ద్వారా రెండు సభలకు ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ప్రజలకే ఇవ్వబడింది. రాజకీయంగా రెండు సభలకు సమాన ప్రాతినిధ్య మివ్వటం జరిగింది. పదునెనిమిది వందల ఎనభై ఏడులో ఎగువ సభలోని స్థానాలు ఏభై గా నిర్ణయించారు. ఏభై ఆరులో ఈ సంఖ్య డెభ్భై అయిదుకు పెంచబడింది.

ఎగువ సభలోని సభ్యుల కాలపరిమితి ఆరు సంవత్సరాలు. ప్రతి మూడు సంవత్సరాలకూ సగం మంది సభ్యులు రాజీనామా ఇస్తారు. అయితే వెంటనే జరిగే ఎన్నికలలో పోటీచేసే అవకాశం వారికి కల్గించబడింది. ప్రతి సభ్యుడూ కనీసం ముప్పై సంవత్సరాల వయస్సు గలిగివుండాలి. అతడికయ్యే ఖర్చు, భత్యముచట్టం అనుమతించినంత ఇవ్వబడుతుంది. సభాధ్యక్షునికి యేడాదికొంత భత్యమివ్వటం జరుగుతుంది. సభ్యుల్లో ఒకరిని సభాధ్యక్షునిగా ప్రభువే ఎన్నుకుంటాడు. సభాధ్యక్షునికి కాలపరిమితి ఒక్క సంవత్సరం మాత్రమే. పదునెనిమిది వందల ఎనభై ఏడులోదిగువసభలోనిస్థానాలనువందగ నిర్ణయించటం జరిగింది. కాలక్రమేణా ఈ సభా బాధ్యతలు ఎక్కువవటంవలన పంతొమ్మిది వందల ఏభై ఆరులో ఈ స్థానాలను నూటయాభైకు పెంచారు. దిగువ సభలోని సభ్యుల కాలపరిమితి నాలుగు సంవత్సరాలు. గడువైపోగానే అందరూ ఒకేసారి రాజీనామా ఇస్తారు అయితే మళ్ళీ జరిగే ఎన్నికల్లో పోటీ చేయటానికి వీరు అర్హులు. సభ్యుల కనీస వయః పరిమితి 30 సంవత్సరాలు. ఈ సభ వారు సూచించే ముగ్గురు సభ్యుల్లోనూ, ఒకరిని ప్రభువు, అధ్యక్షుడుగా నియమించుతాడు. సభ్యులకు ప్రయాణపు ఖర్చులేగాక భత్య గూడా యివ్వబడుతుంది. అధ్యక్షునికి మరి కొంత మొత్తం ఇవ్వటం జరుగుతుంది. గడువు పూర్తయిన సభ్యులు, తాము సభ్యులుగావున్న కాలాన్నమనసరించి, పదేండ్లకి కొంత మొత్తాన్ని పెన్షన్‌గా పొందుతారు.

ఏ సభ్యుడూ ఏకకాలంలో రెండు సభల్లోనూ సభ్యత్వాన్ని పొందివుండటానికి వీల్లేదు. సమావేశాలు బహిరంగంగా జరుగుతుంటాయి. కాని అధ్యక్షుడుగాని సభ్యుల్లో పదవవంతు మందిగాని కోరుకునే పక్షంలో సమావేశం రహస్యంగానే జరుగుతుంది. అయితే చర్చలపై నిర్ణయాలు గోప్యముగా జరగటమనేది అరుదు. ఈ సభల సాధారణ సమావేశాలు సెప్టెంబర్ మాసం, మూడో వారంలో, ప్రభువుచేతగాని, ప్రభువుచేత నియమించబడిన కమీషన్ వారి చేతగాని ప్రారంభించబడుతాయి. అయితే సమావేశాన్ని ముగించటం కమీషన్ జరుపుతుంది. సగానికి పైగా సభ్యులు గైరుహాజరయ్యే పక్షంలో, ఏ విషయంపైనా చర్చించటంగాని, వోటింగ్ తీసుకోవటంగాని జరగటానికి వీల్లేదు. అయితే సభ ప్రారంభంలో సగం మందికి పైగా సభ్యులుండి, తర్వాత వారు నిష్క్రమించినా చర్చకొనసాగుతుందిగాని ఓటింగ్ మాత్రం వాయిదా వేయబడుతుంది.

రాజ్యాంగ చట్టాన్ననుసరించి, కొన్ని వ్యవహారాలపై చర్చలు జరపటానికి రెండు సభల సంయుక్త సమావేశం జరుగుతుంది. ఆ సమయంలో ప్రథమ సభ అధ్యక్షుడే సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించుతాడు. పాలకుడు పరమపదించినప్పుడు సింహాసనానికి సిసలైన వారసుడు లేనప్పుడు, లేదా సింహాసనానికి వారసుడు మైనరైనప్పుడు, ప్రభువు పట్టాభిషేకమప్పుడు, ఈ సంయుక్త సమావేశం జరుపబడుతుంది. రాజ్యాంగ వ్యవహారాలను పరిశీలించటానికి, సవరణలను ప్రతిపాదించటానికి ఈ సంయుక్త సమావేశానికి హక్కు ఇవ్వబడిందిగాని చట్టాలను తయారుచేసే అధికారం మాత్రం లేదు. రాజ్యాంగ చట్టం రీత్యా రెండు సభలకూ హాటాటా కార్యకలాపాల్ని గురించిన నియమనిబంధనలున్నాయి.

సమావేశ కార్యక్రమాలను నిర్ణయించటం చర్చనీయాంశాల్ని పరిశీలించటం, సభవారి నిర్ణయాలను ఆచరణలో పెట్టేట్లు చూడటం అధ్యక్షుని ముఖ్య బాధ్యతలు. ఆయనకు అవసరమనుకున్నప్పుడు సభ్యులను సమావేశ పరిచేఅధికారంవుంది. అయిదుగురుగాని అంతకుమించికాని సభ్యులు లిఖిత పూర్వకంగా సమావేశం జరగాలని కోరితే, అధ్యక్షుడు సమావేశం జరుపుతాడు. సభలో ఏ సభ్యుడైనా అసభ్యంగా ప్రవర్తిస్తే అతని సభ్యత్వాన్ని సవత్సర కాలంవరకూ రద్దు పరచే అధికారం అధ్యక్షుడికుంది. బిల్లుల ప్రాథమిక పరిశీలనకు సభ్యులను నాలుగు కమిటీలుగా విభజించటం జరుగుతుంది. ఈ నాలుగు కమిటీలుబిల్లును పరిశీలించు సందర్భం, ఆకమిటీల చైర్మన్‌లు, అధ్యక్షుడితో కూడివున్న సెంట్రల్ కమిటీవారు సమావేశమై అత్యవసరమైన చేస్తారు. పైకమిటీలే గాక, ప్రభుత్వానికి, సభకు మధ్య పరస్పర సంబంధాధ్యవ్యాలను పెంపొందించే శాశ్వతమైన కమీషన్ ఒకటుంది. సభలో చర్చనీయాంశాలనివేదికలను తయారుచేయటానికి, పరిశీలన జరపటానికి ప్రత్యేకమైన కమిటీ ఒకటుంది.

సర్దన నైపుణ్యంలతో రారాజులనే మైమరపించిన

మయూరం

రాశీభూత సర్వ ప్రకృతి శోభ ఆకృతి గొన్నది మయూరం. మన దేశచరిత్రలో ప్రసిద్ధి గన్నది ఈ విహంగం. ఆదికవి కాళిదాసు మొదలుకొని నేటి నవకవుల వరకు మాయూర లాస్యంలోని మంపు సొంపుల చూచి మురిసిపోయి తమ కావ్యాలలో దానిని పరమ రమణీయంగా అభివర్ణించినవారే కావ్యాలలోనే కాదు మన యజుర్వేదంలో నెమలిని గురించిన వర్ణన ఉన్నది రెండువేలసంవత్సరాలక్రితం నాటి మాట. అలగ్జాండర్ చక్రవర్తి భారతదేశంనుంచి తిరిగి వెళుతూ 200 నెమళ్లు తనవెంట తీసుకొని పోయాడట. వీటిసంతతి అటు తర్వాత సమీప ప్రాచ్యంలోనూ, ఐరోపా, ఆఫ్రికా, అమెరికా దేశాలలోనూ వ్యాప్తిచెందింది. అలగ్జాండరు కాలంనుంచీ ఇంకా అంతకు పూర్వంనుంచీ కూడా నెమలి భారతదేశంలో కనిపించే విశిష్టమైన పక్షులలోఒకటిగా పరిగణింపబడుతూ వచ్చింది. ఇటీవల నెమలిని జాతీయ విహంగంగా ఎంచుకొన్నారు. ఎంతో ఆడంబరంగా, రమణీయంగా కన్పించే ప్రకృతి దృశ్యాలకు అలవాలమైన మనదేశంలో, కళాభిరుచిగల మన జాతీయ జీవనంలో ఈవిహంగానికి సముచిత స్థానమే లభించింది.

భారతదేశంలో కోకొల్లలుగా ఉన్న వన్యజీవ జాలంలో నెమలిదే అగ్ర తాంబూలం. ఇది అన్నింటి కంటె అందమైన విహంగం. భగవంతుని సృష్టి వైభవమే అందాల నెమలి" అని కాళిదాసు ఒక శ్లోకములో నెమలిని వర్ణించాడు. వాస్తవానికికూడా మరే ఇతర పక్షికీ ఇంత అందంలేదు. మరే పక్షిలోనూ ఇన్ని ప్రత్యేక లక్షణాలు సమ్మిళితమై లేవు. కనుల పండువ కావించే రంగురంగుల ఈకలతో బారెడు పింఛం, ఈకలపై నెమలి కన్నులు, నెత్తిపై నీలపుశిఖ బహువర్ణ సంశోభితమైన కంఠం మనలను ఎంతో ఆకర్షిస్తాయి. దానినడక బహు బయారంగా, ఎంతో హుందాగా ఉంటుంది. దాని నృత్య వైభవం రసహృదయులు చూచి ఆనందించవలసిందే కాని వర్ణించడానికి వీలు లేదు. నెమలియొక్క ఇతర లక్షణాలలో ముఖ్యంగా పేర్కొనవలసింది దాని అసాధారణమైన దూరదృష్టి. నెమళ్ళు అడవిలో చిరుతపులి, బేదా పెద్దపులి కదలికను దూరంనుంచి ముందుగా కనిపెట్టి "అది వేటకు బయలుదేరింది జాగ్రత్త" అని ఇతర జంతువులకు హెచ్చరిక చేస్తాయి.

భారతదేశంలో మతం, కళ, వివిధ ఉత్సవాలలో నెమలికి స్థానం కల్పించారు. సరస్వతీదేవి వాహనం నెమలి, కార్తికేయుని వాహనంకూడా నెమలే. సుబ్రమణ్యస్వామి కూడా తన వాహనంగా నెమలినే ఎంచుకొన్నాడు. యజుర్వేదంలో కూడా నెమలిని గురించిన ప్రస్తావన ఉన్నది.

భారతదేశపు కవులు తమ కావ్యాలలో అనేక సందర్భాలలో మయూర సౌందర్యాన్ని గురించి, ఆకాశం మేఘచ్ఛన్నమై ఉండగా పిచే మందమలయానిలం అంటే నెమలి ప్రదర్శించే ప్రీతిని గురించి ఎంతో హృద్యంగా అభివర్ణించారు. నెమలి భారతదేశంలో కనిపించే విశిష్టమైన పక్షులలోఒకటిగా పరిగణింపబడుతూ వచ్చింది. ఇటీవల నెమలిని జాతీయ విహంగంగా ఎంచుకొన్నారు. ఎంతో ఆడంబరంగా, రమణీయంగా కన్పించే ప్రకృతి దృశ్యాలకు అలవాలమైన మనదేశంలో, కళాభిరుచిగల మన జాతీయ జీవనంలో ఈవిహంగానికి సముచిత స్థానమే లభించింది.

భారతదేశంలో కోకొల్లలుగా ఉన్న వన్యజీవ జాలంలో నెమలిదే అగ్ర తాంబూలం. ఇది అన్నింటి కంటె అందమైన విహంగం. భగవంతుని సృష్టి వైభవమే అందాల నెమలి" అని కాళిదాసు ఒక శ్లోకములో నెమలిని వర్ణించాడు. వాస్తవానికికూడా మరే ఇతర పక్షికీ ఇంత అందంలేదు. మరే పక్షిలోనూ ఇన్ని ప్రత్యేక లక్షణాలు సమ్మిళితమై లేవు. కనుల పండువ కావించే రంగురంగుల ఈకలతో బారెడు పింఛం, ఈకలపై నెమలి కన్నులు, నెత్తిపై నీలపుశిఖ బహువర్ణ సంశోభితమైన కంఠం మనలను ఎంతో ఆకర్షిస్తాయి. దానినడక బహు బయారంగా, ఎంతో హుందాగా ఉంటుంది. దాని నృత్య వైభవం రసహృదయులు చూచి ఆనందించవలసిందే కాని వర్ణించడానికి వీలు లేదు. నెమలియొక్క ఇతర లక్షణాలలో ముఖ్యంగా పేర్కొనవలసింది దాని అసాధారణమైన దూరదృష్టి. నెమళ్ళు అడవిలో చిరుతపులి, బేదా పెద్దపులి కదలికను దూరంనుంచి ముందుగా కనిపెట్టి "అది వేటకు బయలుదేరింది జాగ్రత్త" అని ఇతర జంతువులకు హెచ్చరిక చేస్తాయి.

భారతదేశంలో మతం, కళ, వివిధ ఉత్సవాలలో నెమలికి స్థానం కల్పించారు. సరస్వతీదేవి వాహనం నెమలి, కార్తికేయుని వాహనంకూడా నెమలే. సుబ్రమణ్యస్వామి కూడా తన వాహనంగా నెమలినే ఎంచుకొన్నాడు. యజుర్వేదంలో కూడా నెమలిని గురించిన ప్రస్తావన ఉన్నది.

భారతదేశపు కవులు తమ కావ్యాలలో అనేక సందర్భాలలో మయూర సౌందర్యాన్ని గురించి, ఆకాశం మేఘచ్ఛన్నమై ఉండగా పిచే మందమలయానిలం అంటే నెమలి ప్రదర్శించే ప్రీతిని గురించి ఎంతో హృద్యంగా అభివర్ణించారు. భారతీయ నృత్యంలో-మయూర లాస్యానికి బహుళ ప్రచారం ఉన్నది. మనదేశంలో రాతితో, కంచు, ఇత్తడితో, చెక్కతో తయారుచేసిన ముద్దులు మూటగట్టే అందమైన చిన్నచిన్న నెమలి ప్రతిమలు కన్పిస్తూ ఉంటాయి.

పూర్వపు రోజులలో నెమలి ఈకలకు రాజలాంఛనంగా పరిగణన ఉండేది. రాజు దర్బారులో ఉన్నప్పుడు, ఊరేగింపుగా వెళుతున్నప్పుడు ఆయన వెనుక సేవకులు నెమలి ఈకలతో తయారు చేసిన విసనకర్రలతో విసురుతూ ఉండేవారు. ఇప్పుడుకూడా దేశములో విపణి వీధులలో ముఖ్యముగా దేవాలయాల దగ్గర ఈ-రకం విసనకర్రలు అమ్ముతుంటారు వీటికి ఎంతో గిరాకి ఉంది.

మొగలాయీ చక్రవర్తులు మయూర సౌందర్యానికి ఎంతో ముగ్ధులయ్యారు. షాజహాన్ చక్రవర్తి నెమలి సింహాసనం ప్రపంచ ప్రసిద్ధి పొందింది. ధగధగ మెరిసిపోయే-కమల మిరుమిట్లు గొలిపే రత్నఖచిత సింహాసనం ఇది.

అంతకుముందు కూడా భారతదేశంలో రాజులు, చక్రవర్తులు నెమలికి ఉన్నత స్థానం ఇచ్చి తమ అభిమానం ప్రకటించుకొన్నారు. కుషాన్ చక్రవర్తి కనిష్కుడు తన ప్రభుత్వ ముద్రికపైనా నాణాలపైనా నెమలిబొమ్మ వేయించాడు స్కందగుప్తుని కాలంలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన వీరునకు బహూకరించే శిరస్త్రాణంపై నెమలి బొమ్మ ఉండేది.

నెమళ్ళు దట్టమైన అరణ్యాలలో ఉంటాయి. ఈఅరణ్యాలకు ఆనుకొనిఉండే గ్రామాల సరిహద్దులలో, ఆపరిసర ప్రాంతాలలోని పొలాలతో పండ్ల తోటలలో, చెట్ల తోపులలో తరచు నెమళ్లు కన్పిస్తూ ఉంటాయి. ఇవి ఒక్కసారి అలా కన్పించి చిన్నశబ్దం అయితే చాలు అంతలో గుబురైన చెట్లపొదల చాటున అదృశ్యమయి పోతాయి. ఈఅనుభూతి ఇంద్రచాప సందర్శన సదృశమైంది కనుక గ్రామ ప్రాంతాల పర్యటించి వచ్చిన వారికి ఎప్పటికీ జ్ఞాపకం ఉండిపోతుంది. ఒక్కొక్కసారి కాస్త అలికిడి వినరాగానే నెమలి ఒక్కసారి గొంతెత్తి షడ్జమ స్వరంలో ఆలాపన చేస్తుంది. అది అలా గొంతెత్తి ఉదయభానునకు స్వాగతం పలుకుతుంది. సాంధ్యవేళ సూర్యునకు వీడ్కోలు చెబుతుంది.

ఆకాశం నీలమేఘావృతమై గాలి స్తంభించినప్పుడు నెమలి పురివిప్పి వివిధవర్ణ వైభవాన్ని ప్రదర్శిస్తూ, తన్మయురాలై చాలసేపు నాట్యం చేస్తుంది. మధ్య మధ్య "మీ ఆట"అవి బాకా ఊదినట్లు పెద్దగా కూతపెడుతుంది. ఆశబ్దం మేఘాల్లోకి సన్నని ఆశా కిరణంలా చొచ్చుకుని పోతుంది, అది వర్షించవలసిందిగా అరిస్తూ మేఘాలను పిలుస్తున్నట్లు ఉంటుంది. ఆంతలో మేఘాలు క్రమ్ముకొని ధారాపాతంగా వర్షం కురుస్తుంది. తనే పాటపాడి, నృత్యంచేసి. ప్రకృతిని మెప్ప

సినీ-జగత్తు

(మా సినిమా ప్రనితిధి)

సహజమైనమూడువిశేషాలు

చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన మూడు సహజ సంఘటనలు ఈమధ్య జరిగాయి, రెండు బొంబాయిలో ఒకటి మద్రాసులో. నిజానికి వీటిలో విశేషమేమీ లేకపోయినా కొన్ని కొన్ని పరిస్థితుల్లో సాధారణ విషయాలే విశేషాంశాలయ్యేట్లు ఇవీ ఉన్నాయి. బొంబాయిలో జరిగిన రెండు సంఘటనల్లో ఒకటి నేరుగా సినిమా పరిశ్రమకు సంబంధించినదే, రెండోది వ్యక్తిగతమైన అనుభవ సూచన. ఇక మద్రాసు సంఘటన ఆ నగరానికే సంబంధించిన ఒక అభివృద్ధి కార్యక్రమమైనప్పటికీ దాని ప్రయోజనం ఎక్కువగా చలనచిత్ర వ్యక్తులకు అనుభవంలోకి వస్తుంది.

ఇంతకూ ఆసహజమైన మూడు విశేషాలూ ఏమిటంటే—

(1) ప్రముఖ హిందీ దర్శకనిర్మాత రచయిత, చిత్రకారుడు, మాతృతారల శిష్యుడు అగు కిశోర్ సాహు డజనుమంది కొత్త మగ తారలను, మరో డజను ఆడతారలను తెరకు పరిచయం చేయడానికి పూనుకొని కొత్త ముఖాలకోసం ప్రకటన చేశాడు. ఉన్నత కుటుంబాలవారినుండి విద్యావంతుల నుండి మొత్తం 30 వేల దరఖాస్తులు చేరాయి. అందులోంచి 8 వేల దరఖాస్తుల్ని ఇంటర్వ్యూకోసం ఆయన ఎన్నిక చేసుకున్నాడు. ఈ మూడువేల మంది నుండి ఒక పాతిక మందిని కిశోర్ సాహు చలనచిత్రాల్లోకి బుక్ చేసుకుంటాడు. ఇది సహజ ప్రయత్నమే అయినా పరిశ్రమమీద పెద్ద ప్రభావాన్ని వేస్తుంది. పాత ముఖాలతోను వాళ్లస్టీరియో టైప్డ్ నటనలతోనూ విసుగెత్తిన ప్రేక్షకులకు తారల గిరాకీతో సతమతమయ్యే నిర్మాతలకు ఈ సహజ పరిణామం ఒక విశేష ప్రయోజనాన్ని సమకూర్చగలదు.

(2) ఇది కేవలం వ్యక్తిగతానుభవమే అనుకోండి. అయినా తారల సమాజ జీవితంపట్ల ఒక సూచనగా ఉండవచ్చు. సాధారణంగా తారలు వస్తున్నారంటే మైలు దూరంనుండే వాళ్ళ మేకప్పు ఘప్పుమంటూ ఉంటుంది. గ్లామర్ సృష్టించుకొని సినిమాల్లో కనిపించే సౌందర్యాలతోనే కనిపించకపోతే ప్రజలు తమను ఎక్కడ తారలనుకోకపోతారో అనే దుగ్ధలోపల ఉంటుందా అనుకోనేట్లు కేక్ కూడా వేసుకొని పేద్ద పేద్ద ఫియట్లలో వస్తూ దారికిరుప్రక్కలా మూగినిలబడే జనాన్ని ఆందోళన పరుస్తుంటారు. పైగా తామెక్కడికిపోయినా జనం మూగిపోతారు అని ఒక ఆరోపణగా చెప్పుకుంటారు. అన్నిటికీ మించి తారలు వస్తున్నారంటే పోలీసుశాఖకు తలకుమించిన పని అవుతుంది. బొంబాయిలో ఈ మధ్య వహీదా రెహమాన్ బుర్ఖాలేకుండా ఒక చిన్న సామాన్యమైన కారులో ఒక సినిమాకు వెళ్ళింది. సాధారణ స్త్రీలాగే ఆమె తయారై వెళ్ళింది. మేకప్పులేనీ లేవు. సాధారణపు చీరకట్టి, సాదా చోలీ వేసుకొని, పెద్దతరహా హెయిర్ స్టయిల్స్ కూడా లేకుండా ఒక పెద్దింటి అమ్మాయిలాగా హాల్లో కూర్చుంది. ఇంటర్ బెల్ లో లైట్లు వేశారు. చుట్టుపట్ల కూర్చున్నవారు "ఆ అమ్మాయి వహీదా రెహమాన్ పోలికలో ఉంది కదూ" అని ఒకరంటే, "అబ్బే ఆవిడ సినిమా తార కాదు, తార అయితే అలా ఉంటుందేమిటి?" అని మరొకరు కొట్టిపారేశారు. చివరకు ఆ తరగతిలో కూర్చున్న వాళ్లు ఆమెను సినిమా తార వహీదా రెహమాన్‌గా గుర్తించ నిరాకరించారు. మేక్ అప్ లేకుండానే హాయిగా ఆమె సినిమా చూసి వెళ్ళిపోయింది, మరి ఇలా అయితే తారల ప్రయివేటు జీవితాలు దుర్భరమైన గ్లామర్‌కు బలి కావలసిన అవసరం ఉండదు కదా! వ్యక్తిగతానుభవం నుండి చలనచిత్ర పరిశ్రమలో నూతనపు మలుపు సూచించగల విశేషం ఉన్న సహజ విషయం ఇది.

(3) ఇక మూడో విషయం. మద్రాసు కోడంబాకం రైల్వేస్టేషన్ ప్రక్కనే ఉన్న లెవెల్ క్రాసింగ్ వద్ద క్రొంటి వెలలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించారు. కోడంబాకమంటే సినిమా స్టుడియోలు అధికంగాగల ప్రాంతం, సినిమా వ్యక్తులు ఎక్కువగా నివసించే ప్రాంతం. పెద్దపెద్ద తారలు, టీనగర్‌లో నివసిస్తున్నా కోడంబాకం మద్రాసు హాలీవుడ్ వంటిది. మిగతా మద్రాసు నగరానికి ఈ కోడంబాకం స్టుడియోలకూ కోడంబాకం హైరోడ్డు దారి ఒక్కటే ఉంది. మధ్యలో రైలు లైను దాటాలి. ప్రతి అయిదేసి నిమిషాలకు ఎలెక్ట్రిక్ రైలు పోతూంటే లెవెల్ క్రాసింగ్ మూసేస్తారు. పెద్ద ట్రాఫిక్ జాం తయారవుతుంది. అవసరమైన పనులమీద హుటాహుటి పరుగెత్తే సినిమా వ్యక్తులకు, తారలకు ఇదో పెద్ద సమస్య. టీనగర్‌లోని పాండీబజార్ ఎంతగా సినిమా నిర్మాణ సంస్థల కార్యాలయాలకూడలిఅయి-డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలకు మన నికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డువలె ఉన్నా-సినిమా వారు కోడంబాకం హాలీవుడ్‌లో ప్రవేశించక తప్పదు. అందువల్ల ఇక్కడ రైల్వే లెవెల్ క్రాసింగ్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణమంటే అది మొత్తం నగరానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమమే అయినా సినిమా పరిశ్రమలోని వారికి ఒక వరప్రసాదం వంటిదే.

కలవారి కోడలు

రఘురాం ఫిల్మ్స్ వారు ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి నాయకనాయకీ పాత్రలు ధరించిన "కలవారికోడలు" చిత్రం 12 రీళ్ళను యిప్పటికి దర్శకుడు కె. మహేశ్వరరావు సిద్ధంచేశారు. ఇటీవలతీసిన రెండు రీళ్లలోను నాయకీ నాయకులు కాక ప్రభాకరరెడ్డి (హైదరాబాద్) కూడా నటించారు. కొత్తనటుడు శ్యామలరావు, గిరిజ,గీతాంజలి, హేమలత. పద్మనాభం రమణారెడ్డి. సూర్యకాంతం, చలం నటిస్తున్న ఈచిత్రానికి సి. నారాయణరెడ్డి. నార్ల చిరంజీవి, కొసరాజుపాటలు వ్రాశారు. చలపతిరావు సంగీతం, బి. ఎస్. కృష్ణ ఆర్టు. వెంపటి నృత్యదర్శకత్వము వహిస్తున్నారు.అసోసియేట్ నిర్మాత ఎ.పూర్ణచంద్రరావు.ఈచిత్రాన్ని వాణీఫిల్మ్స్ వారు విడుదలచేస్తారు.

అమ్మ-నాన్న

రోజా ఫిల్మ్స్‌నిర్మాత, దర్శకుడు, రచయితఅగు యడవల్లి లక్ష్మీనారాయణ "అమ్మ-నాన్న" చిత్రం వేగంగా నిర్మిస్తున్నారు.భాయాదేవి,సురభిబాల సరస్వతి, చదలవాడ, కాంతారావు, రాజనాల, హరనాథ్,జానకి,నాగయ్య బాలకృష్ణ మున్నగుతారాగణమంతా నటిస్తున్న ఈచిత్రానికి సంగీతం టి. విరాజు, సత్యం ఎ,కె. ఛోప్రా, కెమెరా మల్లి ఇరానీ నిర్వహిస్తున్నారు.

గుడి గంటలు

రాజలక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి "గుడి గంటలు" వి. మధుసూదనరావు దర్శకత్వాన అప్పుడే ఆరురీళ్లు తయారయ్యాయి. బ్రహ్మాండమైన రాజప్రాసాదం సెట్ మీద క్రిందటివెలలో షూటింగ్ జరిగింది. ఈవెలలో రెండు షెడ్యూల్లున్నాయి. వీటితో చాలా భాగం చిత్రం పూర్తయినట్లేనట.నార్ల చిరంజీవి, ఆరుద్ర, ఆత్రేయ పాటలు వ్రాశారు. ముళ్లపూడి వెంకటరమణ సంభాషణలు వ్రాశారు. ఎన్.టి.ఆర్, కృష్ణకుమారి, జగ్గయ్య, వాసంతి, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, శాంతకుమారి, మిక్కిలినేని నటిస్తున్న ఈ చిత్రాన్ని సంక్రాంతి పండుగనాటికి విడుదలచేయాలని నిర్మాతలు సుందర్ లాల్ నహాతా, డొండి తయారు చేస్తున్నారు.

గురువునుమించిన శిష్యుడు

భారీగిరాకీఉండే తారల చాయలకు పోకుండా సామాన్య ప్రేక్షకులను అలరించి ఆకర్షించే అస్సిరకాల సాధన సామగ్రిఉండే కథల్ని తీసుకొని అతి తక్కువఖర్చుతో అతితక్కువ కాలంలో చిత్రాల్ని నిర్మించేప్రతిభఉన్న కన్నడ-తెలుగు దర్శకనిర్మాత విశలాచార్య సరిక్రొత్త జానపద చిత్రం "గురువునుమించిన శిష్యుడు" వేగంగాతయారవుతున్నది. విశలాచార్యతోపాటుఆయన నిర్మాణాలన్నింటికీ రచయితగా ఉండే జి. కృష్ణమూర్తి సంభాషణలు వ్రాశారు. మంచి బాణీ లివ్వడంలో విజయవంతంగా వర్ధిల్లి చూపుతున్న గుంటూరు యువ సంగీత దర్శకుడు కోదండపాణి సంగీత సారథ్యం వహిస్తున్నారు. రాజశ్రీ, రమాదేవి, కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, లంకసత్యం, సత్యనారాయణ, వస్త్రమాని విశ్వనాథం, మక్కామల మున్నగువారు నటిస్తున్నారు.

1972

చందమామఫిలింస్‌నిర్మాత డి.ఎల్. నారాయణ "1972"అనే కొత్త చిత్ర నిర్మాణానికి సెప్టెంబరు 15న ముహూర్తోత్సవం జరిపించారు. ఆరెలతో పేర్లు పెట్టడం ఇదే మొదటిసారి. హిందీలో జరిగినప్పటికీ తెలుగులో ఇదే ప్రథమం. నాల్గున్నర పంచవర్ష ప్రణాళికలు గడచిన తర్వాత కాలాన్ని చిత్రించే ఈఫిలింలో రకరకాల వినోదాలూ, నిన్యాసాలూ ఉంటాయట. కథలో వివిధాంశాలు ఒక ఆకర్షణ అనుకుంటున్నారు. చిత్రీ సాంఘికంలోని జానపదాన్నీ జానపదంలోని నేర పరిశోధనలూ చిత్రిస్తూ విశిష్టంగా ఉండగలదట కూడా. ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. ఎస్. రాజేశ్వరరావు సంగీతం కూరుస్తున్నారు.రామారావు, జమున,గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, రాజనాల, సి. ఎస్. ఆర్. ధూళిపాళ, పేకేటి, సత్యనారాయణ, రాజశ్రీ, శారద, జయంతి, సూర్యకాంతం మున్నగువారు నటిస్తున్నారు.

'జిద్దీ' దాదాపు పూర్తి

ప్రొగ్రెసివ్ ఫిలిమ్స్ వారి "జిద్దీ" చిత్రం దాదాపు పూర్తయినట్లే. నాయకపాత్రధారి జాయ్‌ముఖర్జీ "ఆనో ప్యార్‌కరే" చిత్రం షూటింగ్ నిమిత్తం స్పెయిన్ వెళ్ళాల్సి ఉన్నందున ఏకటూకీన 36గంటలపాటు సెట్స్ మీద పని సాగించారు. ప్రేమోదు చక్రవర్తి దర్శకత్వాన తయారవుతున్న ఈచిత్రంలో ఆశాపరేఖ్, మెహమూదు, సుభాఖోటే, ధుమల్, రాజ్ మెహరా, నాజిమాలు నటిస్తున్నారు. ఒక్క పాట మాత్రం చిత్రీకరించడం మినహా మిగిలిన చిత్రమంతా ఎడిటింగ్ జరిగిపోతున్నది. ఈస్టుమన్ కలర్‌లో నిర్మాణమవుతున్నఈచిత్రానికి ఎస్. డి. బర్మన్ బాణీలు కూర్చారు. హస్రత్ జైపురీపాటలు, ఆగాజానీ కాశ్మీర్ సంభాషణలు రచించారు.

శిథిలాలలో షూటింగ్

ఇందోర్ నగరానికి 50 మయిళ్ల దూరాన శిథిలప్రాయంగా ఉన్న "మాండు"అనే ప్రాచీన నగరం శిథిలాల మధ్యనే ప్రొడక్షన్స్ వారి ఈస్టుమన్ కలర్ చిత్రం "దిల్ దియా దర్దులియా" షూటింగ్ జరుగబోతున్నది. కర్దార్ స్టూడియోస్‌లో ఇటీవలనే వహీదా రెహమాన్ ఇష్టంలేని పెళ్ళికూతురుగా సెట్స్‌మీద నటించింది. దిలీప్‌కుమార్ నాయకుడుగా ఉన్న ఈ చిత్రంలో శ్యామా, రెహమాన్, జానీవాకర్, రాణి, ప్రాణ్ కూడా నటిస్తున్నారు. నౌషద్ సంగీత దర్శకత్వం వహించిన ఈచిత్రంలో ఇప్పటికి రికార్డయిన 7 పాటలూ మంచి ఆకర్షకమైన బాణీల్లో ఉన్నాయట. ఈ చిత్రంలో సంగీతమే ఒక ప్రధానాకర్షణ అంటున్నారు.

ఆయె మిలన్‌కి బేలా

ప్రసిద్ధమయిన కాశ్మీర్ ప్రకృతి దృశ్యాలతో నిండిఉండే ఫిల్మ్‌యాగ్ వారి ఈస్టుమన్‌కలర్ చిత్రం "ఆయె మిలన్‌కి బేలా"లో ఇటీవల ఒకఅద్భుత దృశ్యం రాజకమల్ కళామందిర్ స్టుడియోస్‌లో చిత్రీకరించారు. సకిలిస్తూ కదనుత్రొక్కుతున్న గుర్రం, భీకరంగా చికాకు డిన యువకుడు, అందమయిన బాలిక-చివరకు ఆ బాలిక అపహరించబడుతుంది. రాజేంద్రకుమార్ సయీరాబాను, ధర్మేంద్ర. శశికళ, మదన్ పురి, నాజిర్ హుస్సేన్, సుందర్, సులోచన, ముంతాజ్ బేగం, మధు అప్టే మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రాన్ని నిర్మాత ఓంప్రకాశ్, దర్శకుడు మోహన్ కుమార్, సంగీత శంకర్-జైకిషన్.

బాల నేరస్తులపై చిత్రం

పాశ్చాత్య రీతులకు అలవాటుపడి చిన్నప్పుడే బుద్ధి వికసించని కాలంలోనే జీవితాల్ని దుర్భరం చేసుకొనే పరిస్థితుల్లో పడిన బాల నేరస్తుల మనః ప్రవృత్తిని ఆధారపరచుకొని సునీల్ దత్ కొత్త చిత్రం నిర్మించబోతున్నారు. ఈలోగా మొదటిపర్యాయం సునీల్ దత్, సయీరాబానుతో కలిసి నటించడానికి బిందు కళామందిర్ వారి రంగుల చిత్రంకోసం కంట్రాక్టుమీద సంతకం చేశారు.

హిమాలయ్‌కీ గోద్‌మే

విజయవంతమయిన చిత్రాలను నిర్మించడంలో మేటి అగు విజయభట్ నిర్మిస్తున్న ఈస్టుమన్‌కలర్ చిత్రం "హిమాలయాకీ గోద్‌మే" కథహిమాలయా పరసర సీమల్లో పీడిత మానవ సేవకు జీవితం అంకితం చేసిన ఒక డాక్టరు జీవితాన్ని చిత్రిస్తుంది. మనోజ్ కుమార్, శశికళ, అచలసచదేవ్, సురేఖ, ఎస్. కె. ప్రేమ్, జయంత్, దేవిడ్, ముక్రి, సప్రు, జీవన్‌కళ, ఓంప్రకాశ్ నటిస్తున్న ఈచిత్రం నాయిక మాలా సిన్హా. కల్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీతం కూరుస్తున్నారు.

చలనచిత్రాలకు అప్పులు

మరాఠీ భాషలో "ఛోటా జవాన్" అనే చిత్రాన్ని నిర్మించేందుకు బొంబాయికి చెందిన "సులోధ్ చిత్రా"అనే సంస్థకు రూ. 2,15,000 ల అప్పును చలన చిత్ర ఆర్థిక సహాయ సంస్థ మంజూరు చేసింది. ఈ చిత్ర నిర్మాత సదానంద్ దేశాయి, దర్శకులు రామ్ గజాతే. ఈఅప్పును వాయిదాలలో చెల్లించవచ్చును. వడ్డీసాలుకు తొమ్మిది శాతం.

హిందీలో "ఫిర్ భాజీ సెహనాయ్" అన్న వర్ణచిత్రాన్ని తయారుచేయటానికి, చలనచిత్ర ఆర్థికసహాయ సంస్థ బొంబాయిలోని శ్రీ కె. బి. లాల్‌కు రూ. 5 లక్షలు అప్పుయిచ్చింది.ఆయనే ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడుగా వుంటారు. "అఖండ సౌభాగ్యవతి" అన్న గుజరాతీ చిత్రాన్ని తయారు చేయటానికి బొంబాయిలోని రజత్ ఫిల్మ్స్‌కు గూడా ఈస్థ రూ. 1 లక్ష 50 వేలు అప్పు మంజూరుచేసింది. ఈ గుజరాతీ చిత్రానికి శ్రీరాజ్ పాయిదా నిర్మాతగాను, శ్రీ మస్తర్ దాస్ కపూర్ దర్శకుడుగాను వుంటారు.

ఇంజనీరింగ్ పరిశ్రమల ప్రగతి: డాక్యుమెంటరీ

క్రిందటి 15 యేళ్ళలోనూ భారత దేశంలో ఇంజనీరింగ్ పరిశ్రమలవిషయంలో సాధించిన ప్రగతిని, ఫిల్మ్స్ విభాగంవారు తయారుచేసిన "సమృద్ధికరమైన జీవితం" అన్న డాక్యుమెంటరీ చిత్రంలో విశదీకరించారు. ఈచిత్రం ఈ నెల 27 న దేశవ్యాప్తంగా విడుదలయింది. తేలికరకపు మెకానికల్ ఇంజనీరింగ్ పరిశ్రమల్లో వినియోగదారీ వస్తువులు వేర్వేరు రకాలైనవి ఉత్పత్తి అవుతున్నాయి.ఇతర దేశాలలో తయారౌతున్న వినియోగదారీవస్తువులతో యివి స్వల్పకాలంలో పోటీచేయగలిగాయి. భారతదేశం ఈవిభాగంలో సాధించిన అభివృద్ధిని ఈచిత్రములో కొద్దిలో వివరంగా చూపారు.

చిత్రసమీక్ష:

శ్రీ తిరుపతమ్మ కథ

భారతీయులు ఆరాధించే ముక్కోటి దేవతలలో ఆంధ్రులకు అనవాయితీ అయిన పేరటాళ్ళు అక్కడక్కడా వెలుస్తుండటం,వారికి తిరునాళ్ళు కొలువులు చేస్తుండటం ఎక్కువగా చూస్తూ వుంటాము. శ్రీ తిరుపతమ్మకథ ఆంధ్రదేశంలోనడి బొడ్డున కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట సమీపాన వెనుకంచిప్రోలు గ్రామంలో ఉన్నత కుటుంబములో జరిగిన గాథ. ఈ నెల 4 నేడిన ఆంధ్రదేశమంతటా విడుదల చేయబడింది. తెలుగు చలనచిత్ర రంగంలోని ప్రముఖ తారాగణంతో ప్రేక్షకుల హృదయములకు హత్తుకొనే విధంగా శ్రీ బి. ఎస్. నారాయణ దర్శకత్వములో తయారుచేయబడింది ఈచిత్రం. నూతనబాణీలోగిలిగింతలుపెట్టే మధురమైన సంగీతాన్ని పామర్తి, బి. శంకర్ (హైద్రాబాద్) కూర్చారు. చిత్రానికి సమయ స్ఫూర్తితోను, భావగర్భితంగాను, జాతీయాలువాడుతూ చక్కని సంభాషణలు శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ వ్రాశారు. నారాయణరెడ్డి, చాళరధి, బొల్లిముంత, చిరంజీవి పాటలు వ్రాశారు.



మహాభారతంలోని విరాటపర్వ గాథను ఆధారంగా తీసుకొని నిర్మిస్తున్న రాజ్యం పిక్చర్స్‌వారి వర్తనశాల షూటింగ్ పూర్తయింది. అజ్ఞాతవాసం పూర్తయింది. కనుక ఈవెలలో విజయదశమి పండుగకు యీ చిత్రమును విడుదల చేయటానికి నిర్మాతలు సంకల్పించారు. తిక్కన మహాభారతంనుండి 7 చక్కని పద్యాలు, కృష్ణ కర్ణామృతం నుండి ఒక శ్లోకం, సముద్రాలరాసిన ఇతర పాటలూ, పద్మినీ ప్రియదర్శిని, విజయలక్ష్మి నృత్యములు విశేషాకర్షణలు. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించిన యీచిత్రంలో యస్.టి.రామారావు బృహన్నల పాత్ర లేలంగి, ఉత్తర కుమారపాత్ర ఆధ్రి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ అండ్ ఆంధ్ర హెర్క్యులెస్ శ్రీ దండమూడి రాజగోపాల్ భీమునిపాత్ర కూడా మంచి జనాకర్షణగల చిత్రీకరణతో ఉన్నాయంటున్నారు.

(పై చిత్రం) సర్తనశాలలో ఒక దృశ్యం. భీముడుగా రాజగోపాల్, బృహన్నలగా ఎస్.టి.ఆర్; సైరంధ్రిగా సావిత్రి ఉన్నారు.
(ప్రక్క-చిత్రం) కీచకుడుగా ఎస్. వి. రంగారావు.

బంకించంద్ర చటోపాధ్యాయ కృతులు

రవీంద్రనాథ టాగూర్ కు ఎంత ప్రసిద్ధి వుందో సోవియట్ దేశంలో బంకించంద్ర చటోపాధ్యాయకూ అంతటి ప్రసిద్ధివుంది. భారతీయ సాహిత్యాన్ని అభిమానించే రష్యన్ పాఠకులు బంకిం కృతులను ఆదరణతో చదువుతారు. కాగా ఈ నవలలన్నీ ఇప్పుడు రష్యన్ భాషలోకి అనువాదమై విరివిగా లభ్యమవుతున్నాయి.

పీటర్స్‌బుర్గు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ భారతీయ విద్యాధ్యయన వేత్త ప్రొఫెసర్ ఐ. వి. మినయేవు 1870-1880మధ్య అనేక మాట్లు భారతదేశంలో పర్యటించారు. ఆయన బౌద్ధానికి సంబంధించిన అనేక కృతులను, లిఖితగ్రంథాలను రష్యాకు తీసుకవచ్చారు. ఈగ్రంథాలు భారతీయ తాత్విక దృష్టినీ, ప్రధానముగా బౌద్ధాన్ని అవగాహన చేసుకొనటానికి ఉపయుక్తమైనాయి. ఆయన ఆరోజులలో బంకిం రచనలు, అప్పటిలో ప్రచురణ అయిన వాటిని కొన్నింటిని తీసుకపచ్చారు. ఈపుస్తకాలన్నీ లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయపు ప్రాచ్య విభాగంలో ఉన్నాయి.

సోవియట్ భారతీయ విద్యాధ్యయనవేత్తలు బంకిం చంద్ర సాహిత్య కృషి, జీవిత విధానానికి మహత్తర ప్రాముఖ్యాన్ని యిచ్చారు. బెంగాలులో చరిత్రాత్మక, సాంఘిక నవలా రచనకు మూల పురుషుడు ఆయనే. "వంగదర్శన్"అన్న అభ్యుదయ శీల్ప పత్రికనుకూడా స్థాపించినది ఇ మహాపురుషుడే. భారతదేశం జాతీయంగా రాజకీయంగా చైతన్యవంతం కావటానికి ఈపత్రిక ఒక మహోపద్రవతిఅయింది జాతిని మేల్కొలిపిన "వందేమాతరం" గీతం-ఆపత్రికకు మకుటమైంది.జాతీయ సమరాలకు వైతాళిక గీతమైంది అదే. కాంగ్రెస్ ఇప్పటికీ "వందేమాతరం" జాతీయగీతంగా ఉంటున్నది. ఈ గీతం మార్మోగిన చోటంతా భారత దేశములోలేదు. 1923లోనే ఈ గీతాన్ని యస్.ఐ. తుల్యన్‌స్కీ రష్యన్‌లోకి అనువదించారు.

కథాసారాంశం

గోపి (ఎన్.టి. రామారావు) ధనికకుటుంబంలోపుట్టి అన్న మల్లయ్య (గుమ్మడి)ఆదరణలో పెరిగి పెద్దవాడవుతాడు.పెళ్ళిచూపులకు పోతూదారిలో, చక్కనిచుక్క తిరుపతమ్మను (కృష్ణకుమారి)చూచి ప్రేమిస్తాడు.ఇంటికివచ్చి ఈసంగతి చెప్పగానే ప్రతికూలవాతావరణం ఏర్పడుతుంది. వైషమ్యాలూ పెరిగిన కుటుంబాల మధ్య వియ్యమందుకోడానికి ముందు రభసజరిగినా గోపి మాటనే తీర్చబూనిన మల్లయ్యకృషివల్ల తిరుపతమ్మ అయింటి కోడలవుతుంది. ఇష్టంలేని పెళ్ళికావడంతోఅత్త (సూర్యకాంతం), తోడికోడలు (హేమలత) పెట్టే ఆరళ్ళు అధికమౌతాయి. భర్తవద్దకూడా ఉండకుండా ఆమెను దూరంచేస్తుంటారు. దానివల్ల గోపి సానిపద్మావతి (రాజసుశ్రీచన)ని దగ్గరకు తీస్తాడు. అయినా తిరుపతమ్మ భర్త పాదసేవకే జీవితాన్ని అంకితం చేయదలుస్తుంది. బావ మల్లయ్య ఆమెపట్ల సానుభూతి చూపడంవల్ల తోడికోడలు విపరీత వ్యాఖ్యానాలు కూడా చేస్తుంది. ఇటిపరిస్థితి దుర్భరమౌతుంటుంది. గోపిని ఇంటికి తేవడానికి మల్లయ్య సానిఇంటికి కూడావెళ్ళిఅవమానపడుతాడు. చివరకు గోపి ఒక అవమాన పరిస్థితిలో ఇటికిరాగా తిరుపతమ్మ శీలంపై దుర్వార్తలువిని ఉద్రేకంతో ఆమెను హత్యచేస్తాడు. వేంకటేశ్వరుని భక్తురాలుకావడంవల్ల ఆమె సాధ్వీత్వాన్ని స్వామివెల్లడించడంతో పశ్చాత్తాపపడి తానుహత్యచేసుకుంటాడు గోపి.భార్యాభర్తలిరువురూ గ్రామదేవతలై పూజలు పొందుతున్నారిప్పటికీ.

మల్లయ్యగా గుమ్మడి ఈచిత్రంలో మరపురాని నటనప్రదర్శించారు సానిపద్మావతిగా రాజసులోచన, తిరుపతమ్మగా కృష్ణకుమారి ఉత్తమనటన చూపారు. రాజసులోచన, ఎన్. టి. ఆర్. ప్రేమఘట్టాలు, హాస్యజంట రమణారెడ్డి,సురభిబాలసరస్వతిప్రణయ ఘట్టాలు ఆకర్షకంగా ఉన్నాయి.

సూర్యకాంతం, హేమలతలకోడు త్రికపుపద్యములు, సంభాషణలు స్త్రీజనానికి ఎనలేనిఆకర్షణఅనడం అతిశయోక్తి కాదు. చిత్రంలో మంచి పదునైన సంభాషణలున్నాయి. భక్తి, సాధ్వీత్వం మున్నగు భావాలను ప్రతిబింబిస్తూ అతిసాధారణ కథను పెద్ద పెద్దపోకడలకు పోకుండా సామాన్య జనాకర్షక స్థాయిలో గోకుల్ ప్రొడక్షన్స్‌వారు సమర్పించారు. కమల్, రాజేశ్వర్‌లలో పూర్ణా ద్వారా విడుదలై విజయవంతంగా ఇప్పుడు నడుస్తున్నది.

చారిత్రక నవలలు

బంకించంద్ర నవలలో జాతీయ పోరాటాలు చక్కని రూపురేఖలు దిద్దుకున్నాయి. ఈ రచనలు రష్యన్ ప్రజా హృదయాన్ని మహత్తరంగా ఆకర్షించాయి. "చంద్రశేఖర్" అన్న నవల 1928లో రష్యన్‌లోకి వచ్చింది.

వెరా నొవికోవా

(సోవియట్-భారత సంస్కృతి సంఘం అధ్యక్షురాలు)

ఈ వ్యాస రచయిత బంకించంద్ర కృతులను 19 వ శతాబ్దపు మూడు, నాలుగు దశకాలలోనే ప్రత్యేకంగా అధ్యయనంచేశారు. 1953 లో బంకించంద్రపై ప్రత్యేక సిద్ధాంత రచనను చేసి మాస్టర్ పట్టాను పొందారు. 19వ శతాబ్దపు సాహిత్య సాంఘిక జీవితాన్నే బంకిం కృతులు పూర్తిగామార్చివేశాయి. బంకిం మహత్తర మానవతావాది. సామాన్య మానవుడి సంక్షేమాన్ని ఆకాంక్షించడమే కాదు. సామాన్య మానవుడికి ఆయనకృతులను దీపికలలా సంతరించి పెట్టారు.

బ్రిటిష్ పరిపాలన దుష్టస్వభావాన్ని ఆయన సమగ్రంగా ఆకళింపు చేసుకొనక పోయినప్పటికీ, మతం ప్రజల్ని ఐక్య పరచగలదని ఆయన భావించినప్పటికీ-ఈపరిమితులు ఆయన ప్రగతి దర్శనకు అవరోధం కాలేదు.

దేవరకొండలో ఆక్టాయ్‌పన్ను రద్దు

దేవరకొండ, అక్టో 5

ఔన్ మున్సిపాల్టీ దేవరకొండ ప్రత్యేక సమావేశము అక్టోబర్ 1 న శ్రీ శిలువేరు సాంబయ్య అధక్షతన్య జరిగినది.ఆక్టాయ్‌పన్నువిధింపునకువ్యతిరేకముగా కొన్నిఆక్షేపణలపై తీవ్ర చర్చ జరిగినది. శ్రీ ఎం.ఏ. హాఫీజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శిలువేరుసాంబయ్య ఆక్టాయిపన్ను విధించుట వలన వచ్చే లాభము గూర్చి ప్రసంగించారు. చివరకు ఓటింగ్ జరిగినది. అనుకూలముగా 6 ఓట్లు ప్రతికూలముగా 8ఓట్లు వచ్చినవి. ఆక్టాయిపన్ను రద్దు చేయబడినట్లు ప్రకటించబడినది.

బాల్ విహార్

సత్యం, అహింస

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ!

మీలో అందరూ గాంధీజీ జయంతిని జరుపుకొనే వుంటారు. మీరేకాదు, మీరు చదువుకొనే స్కూల్లోను, మీరు వుండే వూళ్ళోను యీ వుత్సవాన్ని. వేడుకగా జరుపుకుంటారు.

మొత్తంమీద మనలో గాంధీజీ పేరు విననివారెవరూవుండరు. మనిషిని కళ్లారా చూడకపోయినా ఫోటోల్లోను, బొమ్మల్లోను చూస్తూవుంటాం. మనం చదువుకొనే పుస్తకాల్లో కూడా గాంధీ తాతను గురించి కొద్దో గొప్పో వుండనే వుంటుంది.

కాని, గాంధీజీ ఈనాడు ఇన్ని కోట్ల మంది ప్రజలచేత పూజింపబడటానికి కారణం ఏమయివుంటుందో వూహించారా?

ఆయన చెప్పిన వేదవాక్కులే అందుకు కారణం-దేశస్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగమే ఆయన్ను మహాత్మునిగా చేసింది. తోటి మానవులపట్ల ఆయనకుగల మమత, మనుకారాలే ఆయన్ను పూజనీయుణ్ణిగా చేసింది.

స్వాతంత్ర్యంకోసం దేశమంతా తపించిపోయిన్నరోజుల్లో, గాంధీజీ ముందుకొచ్చి భారతీయ యోధులందరికి అండగా నిలబడి తెల్ల దొరలతో పోరాడాడు; చివరకు స్వాతంత్ర్యాన్ని సాధించాడు. ఆయన సంపాదించిపెట్టిన స్వాతంత్ర్యాన్ని యీనాడు మనమంతా అనుభవిస్తున్నాం.

మహాత్ముడు ప్రబోధించిన మరో రెండు ప్రధానమైన సత్యాలున్నాయి. అవి సత్యం, అహింస. మన ఇళ్ళల్లో పెద్దవాళ్లు చెపుతూనే వుంటారు-"అబద్ధం చెప్పకండర్రా" అని. స్కూల్లో అబద్ధం చెప్పిన పిల్లలను మేష్టర్లు శిక్షిస్తూవుంటారు.

ఎల్లప్పుడూ సత్యమునే పలుకుము అని అక్కడక్కడ చదువుతూవుంటాం. మహాత్ముడుకూడా అదే చెప్పాడు. అందువల్ల ఎన్నో నష్టాలు మనకు, మన తోటివారికి కలుగుతాయని ఆయన చెప్పాడు.

గాంధీజీ చెప్పిన రెండవసూక్తి-అహింస-అహింస సేయరాదు-అని చదువుతూ వుంటాం. అహింస అంటే మీకు తెలిసేవుంటుంది-తోటి వ్యక్తిని హింసించకుండా (బాధించకుండా) వుండటం. తోటి వ్యక్తి అంటే మనిషైనా కావచ్చు-లేదామరోజీవిఅయినా కావచ్చును.

ఈ రెండు సూక్తుల మీదనే ఆధారపడివుంది మహాత్ముని జీవిత చరిత్రంతా. మనలో చాలా మంది అతిశేలికగా మాటలు చెపుతుంటారు కాని, ఆచరణలో పెట్టేవారు చాలా తక్కువ.

కాని మహాత్ముడు అట్లాకాదు. ఆయన మాటలు చెప్పలేదు. చెప్పినదంతా చేతులార చేసి చూపాడు. అందువల్లనే ఆయన పది మందికి మార్గదర్శకుడయ్యాడు.

మొక్కయి వంగనిదే, మ్రానుఅయి వంగదని సామెత. అందువల్ల చిన్నతనంనుండే అలవరుచుకొనకపోతే, పెద్దవాళ్ళయాక మంచి బుద్ధులను అలవరుచుకోలేరు.

సత్యాహింస మొదలైన స

ప్రకటన

హైద్రాబాద్ కెమికల్స్ & ఫర్టిలైజర్స్ లిమిటెడ్

(1956 కంపెనీల చట్టం 412 (2) సెక్షన్ ప్రకారం నోటీసు

ప్రస్తుతం అమలులో వున్న సర్వీసు నిబంధనలు, షరతుల ప్రకారం 31-10-1969 ఆఖరు వరకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఎ. రామమూర్తి బి. ఎ. బి. ఇ. ఎమ్. బి. ఇ. సర్వీసుల విస్తృత పరచుటకు ఆమోదం పొందుటకు 1956 కంపెనీల చట్టంయొక్క పవయిన వర్తించే నిబంధనలు మరియు 269, 130 సెక్షన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడుచున్నదని ఇందుమూలమున కంపెనీ సభ్యులకు తెలియజేయనైనది.

హైద్రాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్

హైద్రాబాద్ 3-10-69. (ఆర్. శేషాద్రి) కార్యదర్శి.



14 వ సంయుక్త వారం!



రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30

3 వ వారము

మనస్సును హత్తుకొనే అద్భుత చిత్రణతో సహనాన్ని భావసంఘర్షణలను రూపించిన గాథ.

సదాశివ్ చిత్రాస్:

* బేగానా *

నిర్మాత, దర్శకుడు: సదాశివ్ జె. రావ్ కవి. సంగీతం: సపన్ జగ్ మోహన్

* ధర్మేంద్ర, సుప్రియ, శైలేష్ కుమార్, మాధవి, బడీ ప్రసాద్, సునిల్ కుమార్, మాస్టర్ రాజు, మాస్టర్ అనిల్, బాబ్లు, ఆగ.

రాయల్ - హైద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

— శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

చరిత్రలో మన యోధులు తమ భూమిపై దురాక్రమణసాగించిన శత్రువులను నిర్జించిన తీరు చూసి కటిబద్ధులు కావడానికి ప్రతి దేశభక్తుడూ చూడవలసిన గాథ.

కె. అమర్ నాథ్స్:

కాబూలీ ఖాన్ (ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: కె. అమర్ నాథ్. సంగీతం: చిత్రగుప్త. పాటలు: మజ్రూ.

తా: అజిత, వెంకటేష్, జయశ్రీ, శామ్‌సన్, ఉల్లాస్, సుజాత.

ప్యాలెస్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్

అక్టోబర్ 6 తేదీ వరకు ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

ఆటల సమయంలో అడ్వాన్సు బుకింగ్.

— శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

6-10-1969 ఆదివారమునుంచి 12-10-1969 శనివారమువరకు

గ్రహగతి: మిధునములో రాహువు-కన్యలో రవి, బుధులు 7 వరకు శుక్రుడు తులలో కుజుడు 7 నుంచి శుక్రుడు-ధనుస్సులో కేతువు-మకరములో శని-మీనములో గురుడు-మేష వృషభ, మిధున, కర్కాటకములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని-భరణి-కృత్తిక 1 పాదము

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యములో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. ఆభరణ ప్రాప్తి యుండగలదు. కాని ఇటాబయటా కలహము, దుఃఖము, వైరము, క్లేశము సంప్రాప్తమవుతవి. 8,9,10 తేదీలు మంచివి. అశ్విని-అకారణ శత్రుత్వము. 6 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము. 10 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము 11 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. భరణి-ఆత్మబంధువైషమ్యము. 7 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము. 11 బంధుదర్శనము నాటకములు సినిమాలు చూచుట ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాఫల్యము. కృత్తిక-ప్రాణమిత్ర వైషమ్యము. 7 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ 11 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రసంగము 12 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని దరిద్రదశ, చిత్తచాంచల్యము, కలహము, హాని, కుటుంబపీడ సంప్రాప్తమవుతవి. 7 వరకు సుఖం 7 నుంచి క్లేశము. 10,11,12 తేదీలు మంచివి. రోహిణి-ధన విషయమై ప్రయత్నము. 8 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 12 బంధుదర్శనము ధనలాభము. మృగశిర-మిత్రజనవశ కార్యానుకూల్యము. 8 బంధుదర్శనము అమితాహార భక్షణము.

మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. కాని ధననాశము, వైకల్యము, లోకులచూపులో చులకన యగుట, ద్విగుణీకృతభీతి దుఃఖము సంప్రాప్తమవుతవి. 7 వరకు ఇనుమడించినశుభము 7నుంచి సుఖము. ఆర్ద్ర-ఆకస్మిక రాజసన్మానము. 9 ఇష్టమిత్రగోష్ఠి బంధకము. పునర్వసు-యత్నీకృత కార్యసాధనము. 9 బంధుదర్శనము భోజనము వల్ల నీరసము ఇష్టమిత్రగోష్ఠి మత్తు.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతానయోగములు మేలుగా ఉంటవి. కాని విడువని వ్యయము. శత్రుభీతి, హాని, దుడుగులు సంప్రాప్తమవుతవి. 7వరకు సౌఖ్యము 7 నుంచి శుభము. 6వ తేదీ మంచిది. పుష్యమి-స్వాధికారాభివృద్ధి. 9 బంధుదర్శనము పుణ్యకథాశ్రవణము 10 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తుసందర్శనము. ఆశ్లేష-మిత్రజన సల్లాపము. 6 ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలనువినుట. 10 బంధుదర్శనము సంఘములో గౌరవము. ఇష్టమిత్రగోష్ఠి మద వ్యవహారములు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైనకాలము, లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని క్లేశము, హాని, భీతి సంప్రాప్తమవుతవి. 7 వరకు అదృష్టము 7 నుంచి ఇనుమడించిన సుఖము. 6, 7, 8 తేదీలు మంచివి. మఘ-ఆకస్మిక ధనవ్యయము. 6 బంధుదర్శనము మనఃకాఠిన్యము. 10 బంధుదర్శనము శుభవార్తాప్రసంగము. 11 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ. పుబ్బ-కించిద్ధనలాభము. 7 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 11 బంధుదర్శనము నాట్యదర్శనము. ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు-ఉత్తర-యత్నీకృత కార్యాలస్యము. 7 బంధుదర్శనము ధనలాభము. 11 బంధుదర్శనము శుభవార్తలు వినుట 12 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. కాని స్థానచలనము, నిర్భాగ్యపరిస్థితి, విరోధము, హాని, పీడ,విడువనివ్యయము సంప్రాప్తమవుతవి. 7 వరకు ఇనుమడించిన ఆరోగ్యము 7 నుంచి అదృష్టము. 8,9 10 తేదీలు మంచివి. హస్త-క్రయవిక్రయ మూలక ధనలాభము. 8 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము. 12 బంధుదర్శనము మానసోల్లాసము. చిత్త-నూతన వ్యాపార ప్రయత్నము. 8 బంధుదర్శనము కృషి విషయమై ఆలోచన.

తుల:

చిత్త 3,4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని భేదము, ఇనుమడించిన అనారోగ్యము, సంతాపము, విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 7 వరకు ఐశ్వర్యము 7 నుంచి ఆరోగ్యము. 11,12 తేదీలు మంచివి. స్వాతి-యత్నకార్యదీక్ష. 9 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. విశాఖ-వ్యాపారాది ఉద్యోగమూలక ధనలాభము. 9 బంధుదర్శనము చంచల మనస్సు, ఇష్టమిత్రగోష్ఠి తొందర మాటలు.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము. అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము సుపద ద్విగుణీకృతముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని పొరపాటు, సంతాపముసంప్రాప్తమవుతవి. 7 వరకు ఇనుమడించిన సంతోషము 7 నుంచి ఐశ్వర్యము. 6, 7, 8 తేదీలు మంచివి. అనూరాధ-నూతన కార్యనిర్మాణము. 9 బంధుదర్శనము సాధుజన సందర్శనము 10 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము, జ్యేష్ఠ-స్వప్రజ్ఞా కార్యాలోచనము. 6 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 10 బంధుదర్శనము దేవతాభక్తి ఇష్టమిత్రగోష్ఠి కఠిన సంభాషణ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1పాదము.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ద్విగుణీకృత జయప్రదమైన కాలము శత్రువులు నశించిపోతారు. కాని హాని ద్విగుణీకృత భీతి, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 7 వరకు అవమానము 7 నుంచి సంతోషము. 11, 12 తేదీలు తప్పతక్కిన అన్నిరోజులూ మంచివే. మూల-మంచరులైన మిత్రుల వల్ల మోసము. 6 బంధుదర్శనము రాజవార్తాప్రసంగములు, 10 బంధుదర్శనము మృదుమధుర పదార్థభక్షణము. 11 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము. పూర్వాషాఢ-విచిత్ర వస్తులాభము. 7 ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము. 11 బంధుదర్శనము. వర్తకజన స్నేహము. ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము. ఉత్తరాషాఢ- రాజకీయ వ్యవహార భీతి. 7 బంధుదర్శనము ధనలాభము, 11 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట 12 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము

మకరం:

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు. శ్రవణ, ధనిష్ఠ 1,2, పాదములు

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము, కాని కార్యవిఘ్నములు, ధననాశము, దరిద్రదశ, ఇనుమడించిన ఆపద, క్లేశము సంప్రాప్తమవుతవి. 7 వరకు శ్రీ లాభము 7 నుంచి అవమానము. 6,7 తేదీలుతప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే, శ్రవణ-రాజకీయ వ్యవహారాటంకము, 8 ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థభక్షణము. 12 బంధుదర్శనము ధనలాభము. ధనిష్ఠ-రాజకీయ వ్యవహార జయము. 8 బంధుదర్శనము అధిక వ్యయము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము, సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని అనారోగ్యము. శోకము, హాని, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 7 వరకు భీతి 7 నుంచి శ్రీ లాభము. 6,10,11 12 తేదీలు మంచివి. శతభిషం-రాజకీయ వ్యవహార జయము. 9 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చినపని చెడుట. పూర్వాభాద్ర-మిత్రజన సహాయము. 9 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ ఇష్టమిత్రగోష్ఠి వృథాశ్రమ.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని అనారోగ్యము, వ్యసనము, కలహము, త్రిపుట, భీతి సంప్రాప్తమవుతవి. 7 వరకు క్లేశము 7 నుంచి ఇనుమడించిన భీతి. 6,7,8 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-సంగీత సాహిత్య సరసల్లాపములయందుఆసక్తి. 9 బంధుదర్శనము శరీరశ్రమ. 10 ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. రేవతి-ప్రయత్నముతో కార్యసాధనము 6 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము. 10 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ.



హైద్రాబాద్-ఎ

సోమవారం అక్టోబరు 7

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: దేవతాసేవ వేంకట పార్వతీశ్వరకవుల గేయాలు, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 పద్మా గోపాలకృష్ణన్, 8-00ఆం-వా, 8-15దేశభక్తిపాటలు: బృందగానం, 8-30 మానిక్ రావు రాయచూర్‌కర్: ఖయాల్, 9-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి కేంద్రం), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కేంద్రం), 1-00మానిక్ రావు రాయచూర్‌కర్: ఖయాల్, 1-30 లలిత సంగీతం: ఎ. ఎమ్. రాజ, ఘంటసాల, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 విజయవింధ్య, 7-00 తె-వా, 7-15 ఫ్యామిలీ గీత్, 8-30 ఢిల్లీ నుండి కేంద్రం, 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 మానిక్ రావు రాయచూర్‌కర్: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైద్రాబాదు బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైద్రాబాదు మాత్రమే)

42.02 మీ (7140 సైకిలో)

మ॥ 12-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2-00 వాతావరణ సూచన, పద్మా గోపాల కృష్ణన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 9-45 రసమయి: సాహిత్య కార్యక్రమము, 10-00 భక్తిరంజని (విజయవాడ నుండి కేంద్రం), 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6 40 ఆం-వా, 6-45 భక్తిరంజని: 6-55సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30వసంతాగోపాలం; వయొలిన్, 8-00ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు (హైద్రాబాదు నుండి కేంద్రం), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 శాస్త్రీయగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 భారతవేణు: పైలా సూరి, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వసంతాగోపాల: వయొలిన్, 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకార్యక్రమము, ప్రకటనలు, ధరలు,వాతావరణ,7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 డి పాండురంగరావు, 8-30 ఢిల్లీ నుండి కేంద్రం, 8-40 డి. పాండురంగరావు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనాభూత, 9-35 వాద్యబృందం, 9-30 కె. యం. మున్షీ ఆంగ్ల ప్రసంగం 9 45 రసమయి (హైద్రాబాద్ నుండి కేంద్రం), 10-00 భక్తిరంజని: త్యాగరాజ సంప్రదాయ కీర్తనలు, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

28 వ వారం

బసంత్

ప్రతిరోజు 2-00, 6-00, 9-45

రాజరాజేశ్వరి - వరంగల్

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:

లవకుశ

నాగేశ్వరి టాకీస్

కొత్తగూడెం

ఆస్కార్ [illegible] అమలు

అంకోర్ అర్టోలు

అక్టోబరు 10 వ [illegible] నుండి అన్నదమ్ముల పాత్రలలో ఒకరు బహుక అమలులోనికి వస్తుంది.

కవి సంయుక్త వారం!

ఉత్తమ [illegible] సుభాష్ దేశాయ్ బహుమతులు:

బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, సైరాబాను, లలితాపవార్, మోహన్ ఛోటి, టున్ టున్, ప్రాణ్.

దర్శకత్వం: మన్ మోహన్ దేశాయ్

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ - హైద్రాబాద్

శాయ్‌టాకీస్ - పాలకుర్తి

ఆటలు: 3-15, 6-30, 9-30

— రమేశ్ ఫిల్మ్స్ విడుదల

4 వ సంయుక్త వారం!

ప్రారంభం నుండి తప్పక చూడండి, అయితే ముగింపును గుప్తపరచండి.

సాగర్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మి - వరంగల్. మోహన్ - నిజామాబాద్

— వాణి విడుదల.

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్

అక్షయాధికారం

శ్రీ త్యాగరాజ "నౌకాచరిత్రం"

(సంగీత నృత్య నాటిక)

కుమారి కమల,

ఆమె బృందం

(రాధ, వాసంతి, లక్ష్మి, చంద్ర, శీల)

కృష్ణుడు, గోపికల కథగల చక్కటి సంగీత నృత్య ప్రదర్శన

నిర్వహణ: రమల

ప్రసిద్ధ నర్తకి లయకు, సుప్రసిద్ధ సంగీత దర్శకుని తాళానికి చక్కటి సమ్మేళనం

వరంగల్లు

అక్టోబరు 9వ తేదీన సాయంకాలం 7 గంటలకు సుబేదారి వద్దగల ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలలో ప్రదర్శించబడును.

రేట్లు: రూ. 10, 5, 3, 2.

11 వ తేదీన నిజామాబాదులో

13, 14 తేదీలలో హైద్రాబాదులోని రవీంద్రభారతిలో

— జాతీయ రక్షణ నిధికి: —

ఆంధ్రప్రదేశ్ పౌర రక్షణ సంఘం నిర్వహిస్తున్న ప్రదర్శన.

అతి త్వరలో

బసంత్ హైద్రాబాద్ | **అంజలి** సికింద్రాబాద్ | **శ్రీరామా** వరంగల్

---

3 గ్గురు హాస్యనట చక్రవర్తులు సృష్టించిన
సంగీతం..... హాస్యం..... ప్రణయం
మీ హృదయాలను కరగిస్తాయి.
మిమ్ముల ఆనంద శిఖరాలపై నిలుపుతాయి.

వై. టి. యు. బారియా ఫిలిమ్స్ సమర్పించు:

కహీ ప్యార్ న హోజాయె

(కొంత ఈస్టుమన్ కలర్)

దర్శకత్వం: కె. ప్రవీణ్. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

తా: షకీల్, మహమూద్, అన్వర్ హుసేన్, ఓంప్రకాష్, జానీవాకర్.

నౌరంగ్-హైద్రాబాదు — నేడు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.

మినర్వా-సికింద్రాబాదు — నేడు 4 ఆటలు: 12-30, 3-15, 6-30, 9-30.

మరియు స్టేట్- వరంగల్

—అనిల్ ఫిలిమ్స్ C/o శ్యామ్‌సుందర్ పిక్చర్స్ ద్వారా విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy, M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad, A. P.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సోషల్ వెల్‌ఫేర్ అడ్వయిజరీ బోర్డు

10-2-2, ఎ. సి. గార్డ్స్, హైదరాబాద్-4.

సెంట్రల్ సోషల్ వెల్‌ఫేర్ బోర్డుచే నిర్ణయింపబడిన ప్రకారం వేతనపు స్కేలు రు. 290-15-440 మరియు మామూలు అలవెన్సులతో ఈ బోర్డుకు అనుబంధించబడిన సంక్షేమాధికారిణి పదవికి తెలుగు మాట్లాడగల మహిళలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అభ్యర్థిని:—

(1) గుర్తించబడిన యూనివర్సిటీ గ్రాడ్యుయేట్.

(2) (ఎ) పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ లేక సాంఘిక సేవా పాలనలో డిప్లమా మరియు సాంఘిక సేవలో 3 సం. ప్రయోగాత్మకమైన అనుభవం.

లేక

(బి) సాంఘిక సేవా సంస్థతో బాధ్యతాయుతమైన సామర్థ్యంతో 5 సంవత్సరములు ప్రయోగాత్మకానుభవం.

(3) వయస్సు: 25 నుండి 35 సం. మధ్యన వుండవలెను.

ఈ పదవి పర్యటన గలది. రాష్ట్రమంతటా పర్యటనలు చేయుచుండవలెను.

ఈ పదవి కేవలం తాత్కాలికమైనది. ఏ విధంగానైనా 15 రోజుల నోటీసుపై విరమించబడును.

దరఖాస్తులు ఈ కార్యాలయానికి 31-10-63 లోపు అందవలెను.

రూఢిపరచు సర్టిఫికెట్ కాపీలను మాత్రమే దరఖాస్తువెంట జతపరుచవలెను.

అభ్యర్థులు నిర్ణీత తేదీకి ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్వంత ఖర్చుపైన సెలక్షన్ కమిటీ ముందు ఇంటర్‌వ్యూకు హాజరు కావలెను.

(సం) ఎ. శ్యామలాదేవి.
చైర్మన్.

భవిష్యత్‌లో సదవకాశం

13-10-1963 ఆదివారం ఉ॥ 10-30 గం॥

వేలం అమ్మకం

కాచిగూడ స్టేషన్‌రోడ్‌లో ప్రభాత్‌టాకీస్‌వద్ద అధునాతనమైన అన్ని సౌకర్యములతోగల పెద్ద బంగ్లాను ప్రతిది సుమారు 1000 చ. గజములు వైశాల్యం గలవి 2 భాగములలో వేలం వేయబడును.

మరొక ఇల్లు సా॥ 2-30 గం॥

చాదర్‌ఘాట్ నుండి అంబర్‌పేటకు వెళ్ళే రోడ్‌పైన తగ్గిజైల్ ఎదుటగల సుమారు 1500 చ. గ. వైశాల్యం గలిగిన రెండంతస్తుల పెద్ద బంగ్లా వేలం వేయబడును.

వివరములకు సంప్రదించండి:

షా అండ్ కంపెని (సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్)
లిబర్టీరోడ్, హిమాయతీనగర్,
A. A. ఫోన్: 35843.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

1. కాజీపేట - హసన్‌పర్తి రోడ్ మధ్యన-
2. పెద్దంపేట - రామగుండం మధ్యన-
3. రామగుండం - రాఘవపురం మధ్యన-

} బెలిగాఫ్ స్తంభాల మధ్యన పాప్లు మొర్రం నప్లయిచేసి కుప్పవేయుట.

ప్రతి టెండర్ ఖరీదు రు. 2/-

పైన పేర్కొనబడిన పనులకు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌కు 14-10-63 మధ్యాహ్నం 13-0 గం. వరకు పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, డబ్లింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌కు 15-10-63 మధ్యాహ్నం 13-0 గం. వరకు అందజేయవలెను.

నేటి రాత్రి — నేటి రాత్రి

చక్కని తెలుగు జాతీయాలతో ఆడవారి
ఆంతర్యాల్ని అరటి పండొలిచి యిచ్చినట్లు
అవగాహన పరిచే తెలుగింటి సాధ్విచరిత్ర.

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీతిరుపతమ్మకథ

నిర్మాత: డి. కృష్ణమూర్తి — దర్శకత్వం: బి.ఎస్. నారాయణ — సంగీతం: పసుమర్తి

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన, హేమలత, సూర్యకాంతం, మిక్కిలినేని, చదలవాడ వంగర, బాలసరస్వతి, జయలక్ష్మి, సుజాత.

కమల్ హైద్రాబాద్ — నేడు, 4 ఆటలు: ఉ॥ 11-15, 2-30, 6-00, 9-30

రాజేశ్వర్ సికింద్రాబాద్ — నేడు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు శ్రీరామ - వరంగల్. (నేడు, 4 ఆటలు)

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

సహకార వ్యవసాయ అభివృద్ధికి కొత్తచర్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 5

దేశంలోసహకార వ్యవసాయాన్ని అభివృద్ధిపరచే నిమిత్తం సమాజాభివృద్ధి, సహకార వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనేకచర్యలు తీసుకోవాలని ఉద్దేశిస్తున్నది. కేవలం ఈ సహకార వ్యవసాయోద్యమ వ్యాప్తి నిమిత్తం, ఒక ప్రత్యేక అధికారిని నియమించడం కూడా జరిగింది గ్రామ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడంలో సహకార వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఉన్నదని ఈ మంత్రిత్వశాఖ పలు సార్లు నొక్కి చెప్పింది.

ఈ సంవత్సరం జూన్ మాసం వరకు దేశంలో 160 నమోనా ప్రాజెక్టుల క్రింద మొత్తం 994 సహకార వ్యవసాయ సంఘాలు నెలకొల్పబడినాయి. 1.19 లక్షల ఎకరాల భూమి ఈ సంఘాల క్రిందకు వచ్చింది. ఈ సంఘాలలో సభ్యుల సంఖ్య 19,823 ఇవికాక నమోనా ప్రాజెక్టుల క్రిందకు రాని యితర ప్రాంతాలలో 19.462 మంది సభ్యులతో 949 సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటైనాయి. ఫలితంగా 1.21 లక్షల ఎకరాల భూమి సహకార వ్యవసాయం క్రిందకు వచ్చింది.

1963-64వ సంవత్సరపు కార్యక్రమంక్రింద నమోనా ప్రాజెక్టు ప్రాంతాలలో ఇటువంటివి 600 సంఘాలు, యితర ప్రాంతాలలో 500 సంఘాలు యేర్పాటు చెయ్యాలని ఉద్దేశించారు. 1963-64వ సంవత్సరాంతానికి నమోనాప్రాజెక్టు ప్రాంతాలలోని మొత్తం 1600 సహకార వ్యవసాయ సంఘాలు, నమోనా ప్రాజెక్టుల క్రిందకు రాని యితర ప్రాంతాలలో మొత్తం 1450 సంఘాలు ఏర్పాటు కాగలవని అనుకుంటున్నారు. 1964వ సంవత్సరాంతానికి ఇందు నిమిత్తము 3న్నర కోట్ల రూ. ఖర్చు కాగలవని అంచనా.

ఈ కార్యక్రమం కట్టుదిట్టమయిన పద్ధతులలో అమలు జరగడానికిగాను రాష్ట్ర స్థాయిలో సలహా సమితులు ఏర్పాటుఅయ్యాయి. ఈ సంఘాలలో కార్యదర్శులుగా పనిచేసే వారికి శిక్షణ యివ్వడం, సహకార వ్యవసాయ రంగానికి సంబంధించిన యితర ఉద్యోగులకు పునశ్చరణ తరగతులు ఏర్పాటు చెయ్యడం ఇప్పటికే 12 రాష్ట్రాలలో పూర్తిఅయ్యింది.

సార్వారంలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

నల్లగొండ, అక్టోబర్ 5

ఆత్మకూరు పంచాయతీ సమితిలోని సార్వారంగ్రామంలో గ్రామసహాయక శిక్షణశిబిరంఏర్పాటైనది. వివిధగ్రామాలకు చెందిన 50మందికి వివిధ విషయాలలో శిక్షణ గరపబడినది. సమితి అధ్యక్షుడు శ్రీ యమ్. సత్యనారాయణ రావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు.

తృతీయ ప్రణాళికా కాలములో నమోనా సాగు ప్రాజెక్టు ప్రాంతాలలో సుమారు 2500 సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పడవచ్చునుకుంటున్నారు.

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనులకు సీల్డు టెండర్లు 26-10-63 మధ్యాహ్నం 13-0 గం. వరకు అందునట్లు కోరుచున్నారు.

పని పేరు	పనియొక్క అంచనా విలువ	డిపాజిట్ చేయవలసిన పైకం
సికింద్రాబాద్ - కాజీపేట సెక్షన్‌లో జనగాం - రఘునాథ్‌పల్లి మధ్యన 177/9-10 మైలువద్ద 7/20'-0"గా వున్న బ్రిడ్జి నెం. 401ని 5/20'-0" గర్డర్ నిర్మాణం మరియు 4'-0" బ్యారా ట్రాక్ పెచుట.	74,520/-	1,865/-

ఇతర వివరములు, ప్రతిది రు. 2/- ఖరీదయ్యే టెండర్ ఫారములను పోస్టుద్వారా 15-10-1963 మధ్యాహ్నం 12-0 గం. వరకు మరియు తరువాత వ్యక్తిగతంగా 25-10-1963 మధ్యాహ్నం 12-0 గం. వరకు పొందవచ్చును.

లేదనకు: మైదరాబాద్ *అంజలి: సికిందరాబాద్ మరియు ఆంధ్రలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!*



ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్రకటన

నా క్లయింటు శ్రీ టి. నర్సింహారెడ్డి తండ్రి టి. రాంరెడ్డి (నివాసం అల్యాబాద్, కాల్వగడ్డ) శ్రీ మహమ్మద్ హోస్‌దార్ ఖాన్ తండ్రి మహమ్మద్ మైతాబ్ అలీఖాన్ (నివాసం గోపామహల్ ఇం. నెం. 15-1-676) నుండి చెప్పల్ బజారులో సుమారు 1200 చ. గ. భూమి (ఇండ్లు, మడిగెలతో సహా) కొనదల్చుకున్నారు. దీనిపై ఎవరికైన ఏవిధమైన హక్కు లేదా దీనిని గూర్చి సంప్రదించదల్చుకున్నవారు దిగువ అడ్రసుకు వచ్చి సంప్రదించగలరు. దీనికై ఒకవారము గడువు ఇవ్వబడినది. తరువాత ఎట్టి అభ్యంతరములు చెల్లనేరవు.

ఇట్లు,
మున్నాలాల్ జైస్వాల్
B. Sc., LL. B.
అడ్వొకేటు
6-10-63 కుర్మిగూడ, హైదరాబాద్

---

6 వ సంయుక్త వార్షం

ఇంపైన పాటలు: వినోదానికి తప్పక చూడండి!

రావల్ ఫిలిమ్స్:

దిల్ హీ తో హై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సబితాచటర్జీ, లీలాచిట్నీస్, బాబులు, పద్మిని ప్రియదర్శిని, ఆగ.

దర్శకత్వం:
పి. ఎల్. సంతోషి, అండ్ సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. — పాటలు: సాహిర్.

ఒకే పర్యాయం: **జమ్‌ఖుడ్** హైద్రాబాద్ — **నటరాజ్** సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30 గం.

తదుపరి మార్పు: పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నయనానందకరమైన ఈస్టుమన్ కలర్‌లో మనోహరమైన నృత్యములు,
ఇంపైన పాటలుగల 9 రీల్స్ గలవు.

సునేరి నాగిన్

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ. — సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

జంటనగరములలో త్వరలో విడుదల

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.